జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

**నేను భారతీయుడిని**

పసిపాప పాలకు పన్ను కడుతున్నాను జీఎస్టీ 5%
**నేను భారతీయుడిని**
ధరల భారం మోయలేని పేదవాడిని
**నేను భారతీయుడిని**
మూతపడ్డ కంపెనీలో కొలువు కోల్పోయిన కార్మికుడిని
**నేను భారతీయుడిని** పెట్రోలు బాదుడు నుండి ఉపశమనం కావాలని కోరుకునే మధ్యతరగతి వాడిని
**నేను భారతీయుడిని** మెరుగైన సమాజం కోసం అని మొరిగే 'టీఆర్‌పి న్యూసెన్' చానల్స్ నుండి సమాజానికి ఫ్రీడమ్ కావాలి

**వేగేశ్న సత్యనారాయణ రాజు–ఆత్రేయపురం**

సంపుటి 5 సంచిక 298 | హైదరాబాద్, ఆగష్టు 18 గురువారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## హైదరాబాద్‌లో కరెంట్ పోదు..

# ఢిల్లీలో కరెంట్ ఉండదు..

## కులం, మతం పేరుతో విడదీసే ప్రయత్నం చేస్తున్నారు: కేసీఆర్



హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: దేశంలో కులం, మతం పేరుతో విడదీసే ప్రయత్నం చేస్తున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. దేశంలో కులము, మతము లేనటువంటి ఐక్యత మనలోపల రావాలని సూచించారు. చైతన్యవంతమైన సమాజం ఉంటే దేశం పురోగమిస్తుందన్నారు. తెలంగాణ వచ్చాక రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో 9 గంటలు కూడా కరెంట్ ఉండేది కాదన్నారు. కానీ ఇవాళ ఆదిలాబాద్ గోండు గూడెంలో 24 గంటల పాటు కరెంట్ వస్తుందని.. హైదరాబాద్ లోని బస్తీలోనూ 24 గంటల పాటు విద్యుత్ ఉంటుందన్నారు. హైదరాబాద్ లో 24 గంటలూ కరెంట్ పోదు...ఢిల్లీలో 24 గంటల పాటు కరెంట్ ఉండదన్నారు.

**తలసరి ఆదాయంలో టాప్**

తెలంగాణ ముమ్మాటికి ధనిక రాష్ట్రమని సీఎం కేసీఆర్ అన్నారు. కొందరు మూారు?లు చేసే ఆరోపణలను పట్టించుకోవాల్సిన అవసరం లేదని చెపపారు. 2014లో రాష్ట్ర తలసరి ఆదాయం రూ. లక్ష ఉంటే..ఇవాళ తెలంగాణ తలసరి ఆదాయం రూ. 2,78,500 అని చెప్పారు. తలసరి ఆదాయంలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ ఇని చెప్పారు. మహారాష్ట్ర, గుజరాత్ లాంటి పెద్ద రాష్ట్రాలు మనకంటే వెనుకబడి ఉన్నాయన్నారు. కడుపు కట్టుకుని..నోరు కట్టుకుని శ్రమపడితే నెంబర్ వన్ స్థాయికి చేరుకున్నామన్నారు. నియోజకవర్గాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలకు ఇప్పటికే రూ. 5 కోట్లు ఇస్తున్నామని..వీటికి అదనంగా..మరో రూ. 10 కోట్లు అందజేయబోతున్నట్లు సీఎం కేసీఆర్ ప్రకటించారు.

**కొత్తగా 10 లక్షల మందికి పింఛన్లు**

రాష్ట్రంలో ఇప్పటికే 36 లక్షల మందికి పింఛన్లు అందిస్తున్నామని సీఎం కేసీఆర్ చెప్పారు. (మిగతా 3లో..)

## ఉచిత హామీలు ఇవ్వద్దని...

# రాజకీయ పార్టీలను అడ్డుకోలేం

- ఉచిత వాగ్దానాలు చేసినా ఓడిపోతున్నాయి కదా
- రాజకీయ పార్టీల విజయానికి ఉచిత హామీలే కారణమని చెప్పలేం
- ప్రజా ధనాన్ని సరైన రీతిలో ఖర్చు చేయడమే ప్రధాన అంశం
- ప్రజల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యత.. సుప్రీంకోర్టు ధర్మాసనం



న్యూఢిల్లీ,ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయ పార్టీల ఉచిత హామీ పథకాలపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా రాజకీయ పార్టీలను తాము అడ్డుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అయితే ప్రజల సంక్షేమం ప్రభుత్వాల బాధ్యతని.. ప్రజాధనాన్ని సరైన పద్ధతిలో ఖర్చుచేయడమే ప్రధాన అంశమని తెలిపింది. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఓటర్లకు ఉచిత హామీలు ఇవ్వకుండా నిరోధించాలంటూ లాయర్ అశ్విని ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్ ను సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఇవాళ విచారించింది.

విచారణ సందర్భంగా ఉచితం అనే పదాన్నే నిర్వచించాల్సిన అవసరం ఉందని సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు.జాతీయ ఉపాధి హామీ పథకం, ఉచిత తాగునీరు, విద్య, వైద్య సదుపాయాలను ఉచితాలుగా చూడలేమని పేర్కొన్నారు. ఎన్నికల్లో రాజకీయ పార్టీల విజయానికి ఉచిత హామీలే కారణమని చెప్పలేమన్నారు. ఉచిత వాగ్దానాలు చేసినా ఎన్నికల్లో ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయని సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ ప్రస్తావించారు. వాదనల అనంతరం ఉచిత హామీలపై ఆగస్టు 20లోగా సూచనలు దాఖలు చేయాలని రాజకీయ పార్టీలకు సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశాలిచ్చింది. తదుపరి విచారణను ఈనెల 22వ తేదీకి వాయిదా వేసింది.



## కాళేశ్వరంలో హద్దులు దాటి అవినీతి: గజేంద్ర సింగ్ షెకావత్

న్యూఢిల్లీ, : తెలంగాణ ప్రజల కలల ప్రాజెక్ట్ అని చెబుతూ కాళేశ్వరంలో హద్దులు దాటి వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ విమర్శించారు. న్యూఢిల్లీలోని భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళేశ్వరం పై విలేకరులు అడిగిన ప్రశ్నలకు తీవ్రస్థాయిలో స్పందించారు. అవసరమైన అనుమతులేవీ తీసుకోకుండానే ప్రాజెక్టును నిర్మించారని గజేంద్రసింగ్ ఆరోపించారు.రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాజెక్ట్ మూడు (మిగతా 3లో..)

## రైతులకు వడ్డీలో...

# 1.5 % రాయితీ

### రైతులకు మోదీ సర్కార్ గుడ్‌న్యూస్.. ఆ రైతులకు వడ్డీ మాఫీ..



ఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: మోదీ ప్రభుత్వం రైతులకు రుణ రాయితీ పథకాన్ని కొనసాగిస్తోంది. అంటే, స్వల్పకాలిక రుణం తీసుకున్న రైతులకు సకాలంలో తిరిగి చెల్లించినందుకు వడ్డీలో 1.5% రాయితీ ఇస్తోంది.రైతులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. స్వల్పకాలిక రుణాన్ని సకాలంలో చెల్లించే రైతులకు వడ్డీ రాయితీ పథకాన్ని మోదీ మంత్రివర్గం ప్రకటించింది. స్వల్ప కాలానికి రూ. 3 లక్షల వరకు రుణం తీసుకున్న రైతులకు వడ్డీలో 1.5 శాతం రాయితీ లభిస్తుంది. ఇందుకోసం ప్రభుత్వం బడ్జెట్‌లో రూ. 34,846 కోట్లు కేటాయించింది. వడ్డీ రాయితీని భర్తీ చేయడానికి.. అంటే రైతులు రుణం వడ్డీని చెల్లించినందుకు ఒకటిన్నర శాతం రాయితీని భర్తీ చేయడానికి.. ప్రభుత్వం ఈ చెల్లింపును నేరుగా రుణాలు ఇచ్చే బ్యాంకులు, సహకార సంస్థలకు చెల్లిస్తుంది.

## ఈనెల 21న అమిత్ షా రాక : తరుణ్‌చుగ్



హైదరాబాద్, : మునుగోడులో ఈనెల 21న జరిగే బీజేపీ బహిరంగ సభలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పాల్గొంటారని రాష్ట్ర బీజేపీ వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్ చుగ్ స్పష్టం చేశారు. మునుగోడు సభలో కేసీఆర్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ఏ విధంగా పోరాటం చేయాలనే అంశాలపై పార్టీ శ్రేణులకు అమిత్ షా దిశా నిర్దేశం చేస్తారని ఆయన వెల్లడించారు. బుధవారం మీడియాతో తరుణ్ చుగ్ మాట్లాడారు.. మునుగోడు సభలోనే తాజా మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి బీజేపీలో చేరతారని ఆయన ప్రకటించారు. అలాగే ఇతర పార్టీల నుంచి భారీగా చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని ఆయన ఆరోపించారు.రెండు రోజులుగా ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకునేందుకు టిఆర్ఎస్ ప్రయత్నిస్తోన్నదని ఆయన విమర్శించారు. పార్టీ కేంద్ర ఆదేశాల మేరకు తెలంగాణలో ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్ర నిర్వహిస్తోన్న బండి సంజయ్‌పై టిఆర్ఎస్ నేతలు దాడులకు పాల్పడడం దారుణమన్నారు. ప్రజా సంగ్రామ యాత్ర సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు. మునుగోడులో ప్రజా మద్దతు బీజేపీకే ఉందని, అక్కడ తప్పక విజయం సాధిస్తామని తెలిపారు.

**ఫూలే - అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS)**
**అంబేడ్కర్ రాజనీతి మూవ్ మెంట్ (ARM)**
(A Unit of JAC Regn. No. 1047 of 2016)
Central Office: # 6-2-29/3/12, 3rd Floor, Doublat Plaza, Lakdi-ka-pool, Hyderabad-500004
https://ambedkarrajaneethi.com Email : ambedkarrajaneethimovement@gmail.com

**ఆత్మ గౌరవ పరిరక్షణే మన లక్ష్యం - రండి కదలిరండి**

బహుజన మిత్రులారా!
జై భీమ్

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు అయినప్పటికీ 85 % బహుజనుల సమస్యలు సమస్యలుగానే ఉంటున్నాయి. అత్యధిక జనాభా కలిగి ఉన్న బహుజనులు కూడా, బహుజన సభ్యులను మెమోరాండం ద్వారానే ప్రభుత్వాలను అడుక్కుంటున్నారు. సమస్యలు అర్థం కాని అల్పసంఖ్యాక ఆధిపత్యకులాలు ఈ దేశాన్ని ఏలుతున్నారు. మన దేశాభివృద్ధి జరగాలంటే సమస్యలకు పరిష్కారం తెలిసిన బహుజనులు,ఫూలే పోరాట పటిమతో బాబా సాహెబ్ డా.అంబేడ్కర్గారు రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో ఒకరి సమస్యను ఒకరు సమర్థించుకుంటూ చేయి చేయి కలిపి ముందుకు సాధిద్దాం. బహుజన కులాల మధ్య అంతరాలను తొలిగించి సభ్యత్వాలను పెంపొందిస్తూ బహుజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకొందాం.

సమ సమాజ స్థాపనకు ఈ సామాజిక ఉద్యమంలో లక్షలాది మంది మెంబర్స్‌గా చేరడం వల్ల మన సమస్యలను మనమే పరిష్కరించుకోవడమే కాకుండా బహుజన రాజ్యాధికారం వైపు నడిపించగలము.

**ప్రధాన ఆశయాలు**

**సమసమాజ స్థాపనకు ఫూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి (PARS) ఆశయాల పట్ల అవగహన కల్పించడానికి రండి.. కదలి రండి..**

1. బహుజన సమస్యలను సంవత్సరాల తరబడి పరిష్కారం కాకుండా పేదవాడిని ఇంకా పేదవాడుగా... గుడిసెలను ఇంకా పూడి గుడిసెలుగా... మురికి వాడలను ఇంకా మురికి కుపాలుగా చేస్తూ.. అల్ప సంఖ్యాక ఆధిపత్యకులాలు పరిపాలిస్తున్నారు. అందువల్ల దేశాభివృద్ధి కావాలంటే సమస్యలను పరిష్కరించే సత్తా ఉన్న అత్యధిక జనాభా కలిగిన బీసీలను ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనేది ప్రతిపాదన.
2. మహిళలను అబలలుగా ఈ సమాజం చిత్రీకరిస్తుంది. కాబట్టి అబల కాదు సబల అని నిరూపించడానికి అన్ని రంగాల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలని ప్రతిపాదిస్తుంది.
3. ఏ కులం సమస్యలు ఆ కులం వారికే తెలుస్తాయి. కానీ 40 లక్షల జనాభా ఉన్న కులాలు ఇంకా అసెంబ్లీ మెట్లు ఎక్కలేదు. కాబట్టి 5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి నాయకులను అసెంబ్లీకి ఎమ్మెల్యేలుగా పంపాలని ప్రతిపాదన.
4. రిజర్వేషన్ల వల్ల రాష్ట్రం నాశనం అవుతుందని కొంతమంది అల్ప సంఖ్యాకులయిన పాలక కులాల వారు బాధపడుతున్నారు. అందువల్ల భారత రత్న బాబా సాహెబ్ డా.బి.ఆర్.అంబేడ్కర్ గారు భారత రాజ్యంగ పీఠికలో ప్రతిపాదించిన సమానత్వ సిద్ధాంతం ప్రకారం రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అన్ని రంగాల్లో అవకాశాలు కల్పిస్తూ మీరెంతో మీకంత ( మీ జనాభా ఎంతో మీకంత రిజర్వేషన్ ) అని ప్రతిపాదిస్తుంది.
5. డా. బీ.ఆర్.అంబేడ్కర్ గారు ప్రతిపాదించిన విధంగా ముస్లీం,క్రిస్టియన్,ఎస్సీ,ఎస్టీ,బుద్ధిస్టులకు సేపరేట్ ఎలక్టోరేట్ (ప్రత్యేక నియోజక వర్గాలు) అవసరమని ప్రతిపాదిస్తుంది.
6. సమతా కులం: కులాంతర వివాహం చేసుకున్న వారి యొక్క పిల్లలకు సమతాకులంగా నామకరణం చేస్తే ప్రభుత్వం అంగీకరించాలి. ఆ నవ తరానికి ఆర్థిక, రాజకీయ, ఉద్యోగ, విద్యా రంగాలలో ప్రాముఖ్యత ఇవ్వాలి మరియు వారి తల్లిదండ్రులకు ప్రాముఖ్యతతో కూడిన రక్షణ కల్పించాలి. తద్వారా 150 సంవత్సాలతో అంబేడ్కర్ కోరుకున్న కుల రహిత సమాజాన్ని చూడవచ్చు.

ఈ ప్రతిపాదనలలో ఏ ఒక్క ప్రతిపాదనను అంగీకరించినా...వారు ప్రతి ఒక్కరూ వారి వారి కుటుంబ సభ్యులతో సహా www.ambedkarrajaneethi.com వెబ్సైట్ ద్వారా సభ్యులుగా చేరి ఆశయ సాధనకు మద్దతు తెలిపి, బహుజన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకునేందుకు రండి.. కదలిరండి...

**కమిటీల నిర్మాణం**

రెండు తెలుగు రాష్ట్రాలలో రాష్ట్ర,జోనల్,పార్లమెంట్,అసెంబ్లీ, మండల స్థాయిలలో కమిటీల నిర్మాణం జరుగుతుంది.
ప్రతి కమిటీలో కనీసం 21 మంది లేదా అంతకంటే ఎక్కువమంది సభ్యులుగా ఉంటారు.
అదేవిధంగా ప్రతి కమిటీలో కనీసం 7 కులాల నుండి లేదా అంతకంటే ఎక్కువ కులాల నుండి ప్రాతినిధ్యం కలిగివుంటుంది.

## కమీషన్ల కోసమే మిషన్ భగీరథ పథకం



జనగామ ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై నరేంద్రమోడీ, అమిత్ షా ప్రత్యేక దృష్టి సారించారని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి అన్నారు. రాజగోపాల్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతో పాటు బీజేపీని గెలిపించేందుకే అమిత్ షా వస్తున్నారని చెప్పారు. ఈ నెల 21న జరిగే సభను విజయవంతం చేయాలని వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఇందుకోసం భారీ ఎత్తున జన సమీకరణ చేయాలని సూచించారు. రాష్ట్రంలో కుటుంబ, నియంతృత్వ పాలన పోవాలని జనం కోరుకుంటున్నారని చెప్పారు. కాంట్రాక్టర్లు ఇచ్చే కమీషన్ల కోసమే కేసీఆర్ మిషన్ భగీరథ పథకం తెచ్చారని వివేక్ వెంకటస్వామి ఆరోపించారు. రూ. 40వేల కోట్లు ఖర్చు పెట్టినా ఆ పథకం పూర్తికాలేదని, మళ్లీ రూ. 30వేల కోట్లు దోచుకునే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. మిషన్ భగీరథకు నిధులివ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్న ముఖ్యమంత్రి మోడీ సర్కారు ఇచ్చే ఫండ్స్?ను డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నిధుల ఖర్చుపై వైట్ పేపర్ రిలీజ్ చేయాలని వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. అవినీతిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని ప్రధాని మోడీ, అమిత్ షా సరిదిద్దే ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. మునుగోడులో బీజేపీ తప్పక విజయం సాధిస్తుందని వివేక్ ధీమా వ్యక్తం చేశారు.

## 22న అట్టహాసంగా వజ్రోత్సవాల ముగింపు వేడుకలు




హైదరాబాద్ :భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల ముగింపు వేడుకలను ఈ నెల 22న అట్టహాసంగా నిర్వహిస్తామని వజ్రోత్సవ కమిటీ చైర్మన్, ఎంపీ కే.కేశవరావు తెలిపారు. కేశవరావు అధ్యక్షతన కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 8 నుంచి చేపడుతోన్న స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమాలన్నింటినీ ప్రజాప్రతినిధులు, అధికారులు విజయవంతంగా నిర్వహిస్తున్నారంటూ అభినందించారు. ఈనెల 21న పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ నెల 22న ఎల్బీ స్టేడియంలో జరిగే ముగింపు ఉత్సవాలకు సీఎం కేసీఆర్ హాజరవుతారని కేకే వెల్లడించారు. శంకర్ మహదేవన్, శివమణి డ్రమ్స్ తెలంగాణ జానపద కార్యక్రమాలు, లేజర్ షో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమాలన్నీ దేశ స్వతంత్ర పోరాటం, దేశభక్తి ప్రధానంగా ఉంటాయని వెల్లడించారు. ఈ ముగింపు కార్యక్రమానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి దాదాపు 20 వేలకుపైగా హాజరవుతారని తెలిపారు.

## మన ఊరు - మన బడి అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 17, ప్రజాపాలన :విద్యార్థినీ, విద్యార్థులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యాబోధనతో పాటు మౌళిక సదుపాయాలు కల్పించే దిశగా ప్రభుత్వం చేపట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా మొదటి విడతలో ఎంపికైన పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం నెబ్బెపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుచున్న అభివృద్ధి పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలలోని వంటశాలతో పాటు విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. ఈ నందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన జరుగుతుందని తెలిపారు. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు నన్నద్ధమవడంలో పాటించవలసిన కార్యచరణ, బోధనాంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన కవిసమ్మేళనం

### వజ్రోత్సవాలలో కవుల సంఘం



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్ట్17 (ప్రజాపాలన, ప్రతినిధి) : స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో దేశభక్తి కవి సమ్మేళనం లో తెలుగు, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్, భాషలో వచన పద్య గేయ కవితలను కవులు ఆలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎమ్మెల్యే ఆత్రం సక్కు, అదనపు కలెక్టర్లు చాహత్ బాజ్పాయి, రాజేశం లు, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆవులు స్వాతంత్ర వజ్రోత్సవాలు దేశభక్తి కవితా గానంలో, దేశభక్తిని చాటాలని, ఆసిఫాబాద్ కవులు కవిత, గాణాలతో ముందుండి జిల్లాకు మంచిపేరు తేవాలని కొనియాడారు. అనంతరం కవులను జ్ఞాపిక ప్రశంస పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పర్ష అశోక్, మరియాల ఉదయ్ బాబు, ఆసిఫాబాద్ కవుల సంఘం గౌరవ అధ్యక్షులు గుర్రాల వెంకటేశ్వర్లు, సలహాదారులు ధర్మపురి వెంకటేశ్వర్లు, నారాయణ మూర్తి, ప్రధాన కార్యదర్శి చిలుకూరి రాధా కృష్ణ చారి, ప్రశాంత్, నల్గొండ రమేష్, కవులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రానిది నయాపైసా లేదు..: మంత్రి ప్రశాంత్ రెడ్డి



హైదరాబాద్: రైతు ధర్నా పేరుతో రైతులు లేని ధర్నా నిర్వహించి బాల్కొండ నియోజకవర్గంలో నిర్మించిన చెక్ డ్యాంలపై ఎంపీ అర్వింద్ పచ్చి అబద్ధాలు చెప్పాడని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బాల్కొండ నియోజకవర్గంలో కప్పల వాగు, పెద్దవాగుపై ఇప్పటికే నిర్మించిన, మంజూరైన చెక్ డ్యాంల నిధులపై అర్వింద్ అబద్ధాలను మంత్రి ఆధారాలతో సహా ఎండగట్టారు. రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి ఖర్చుతో చెక్ డ్యాంల నిర్మాణం చేపట్టిందని, కేంద్ర ప్రభుత్వానిది ఒక్క రూపాయి కూడా లేదన్నారు. కప్పల వాగు, పెద్ద వాగు మీద ఎన్ని చెక్ డ్యాంలు నిర్మిస్తున్నామో ఎంపీ అర్వింద్‌కు కనీస అవగాహన కూడా లేదని ఎద్దేవా చేశారు. ఎంపీ అర్వింద్ లేవనెత్తిన చెక్ డ్యాంల నిర్మాణ నిధులపై ఆధారాలన్నీ బాల్కొండ నియోజకవర్గ ప్రజల ముందుంచారు. 10 చెక్ డ్యాంల నిర్మాణానికి రూ.66 కోట్లు ఖర్చు అయితే అందులో 20 కోట్లు నాబార్డు ద్వారా రుణం తెచ్చామని, అది కూడా వడ్డీతో సహా నాబార్డుకు కేసిఆర్ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని తెలిపారు. మిగతా 46 కోట్లు రాష్ట్ర ప్రభుత్వమే భరించిందని వెల్లడించారు. మంజూరైన మొత్తం 27 చెక్ డ్యాములకు రూ.177 కోట్లలో రూ.20 కోట్లు మాత్రమే నాబార్డు రుణం అని, మిగతా రూ.157 కోట్లు రాష్ట్ర ప్రభుత్వానివే అని తేల్చిచెప్పారు. ఈ నిధుల్లో కేంద్రానిది నయా పైసాలేదని పునరుద్ఘాటించారు. ఒకే అబద్ధాన్ని వంద సార్లు చెప్తే నిజమైపోతుందనే భ్రమలో అర్వింద్ ఉన్నాడని విమర్శించారు. తన చిన్న పిలుపుతో ఆలోచన చేసి, రైతు ధర్నాను బహిష్కరించిన రైతులకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఈ సందర్భంగా హృదయ పూర్వక దన్యవాదాలు తెలిపారు.

## ఈ నెల 21న హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి: రాష్ట్ర మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 17, ప్రజాపాలన:స్వతంత్ర భారత వజ్రోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో భాగంగా ఈ నెల 21న నిర్వహించ తలపెట్టిన హరితహారం కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతికత, న్యాయ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. బుధవారం అటవీ శాఖ ప్రత్యేక కార్యదర్శి శాంతకుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హరితహారం కార్యక్రమ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 8వ విడత హరితహారం క్రింద జిల్లాలకు కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీ, మండల, జిల్లా కేంద్రాలలో మొక్కలు నాటడంతో పాటు మొక్కల సంరక్షణ ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ భారతి హోళ్ళికేరి మాట్లాడుతూ వజోత్సవ వేడుకలలో భాగంగా ఈ నెల 10న వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో మొక్కలు నాటడం జరిగిందని, జిల్లాలో 8వ విడత హరితహారంలో 40 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా ఇప్పటి వరకు 46 లక్షల మొక్కలు నాటడం జరిగిందని , అన్ని శాఖల సమన్వయంతో లక్ష్యాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 21న జిల్లాలోని 311 గ్రామపంచాయతీలు, 7 పురపాలక సంఘాల పరిధిలో 50 వేల 250 మొక్కలు నాటేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత విద్యార్థులను కుండలో నీళ్లు త్రాగుతే చంపుతారా..?



మంచిర్యాల టౌన్, ఆగష్టు 17, ప్రజాపాలన : దళిత విద్యార్థులను కుండలో నీళ్లు త్రాగుతే చంపుతరా అని నిరసన తెలుపుతూ మంచిర్యాల జిల్లా సీసీ కార్నర్ లోని ప్రధాన రోడ్డు పై కులరక్కసి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దూర్కె మోహన్ మాట్లాడుతూ రాజస్థాన్ జిల్లా జలోర్ లో గల సునారా గ్రామంలో విద్య శిశు మందిర్ అనే ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న ఇంద్ర మెగ్వాల్ అనే దళిత విద్యార్థి దాహంతో కుండలో నీళ్లు త్రాగినందుకు జులై 20న అగ్రవర్ణాలకు చెందిన ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా కొట్టడంతో చెవిలో , తలకు బలమైన గాయం కావడంతో దాదాపు 25 రోజులు చికిత్స పొందుతూ మన దేశానికి స్వాతంత్రం వచ్చిన రోజున తుది శ్వాస విడిచాడు. ఇంత జరిగినప్పటికీ కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తా ఉంది. దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు గడుస్తున్నా దళిత విద్యార్థులకు, పేద ప్రజలకు రక్షణ లేకుండా పోతోందని అన్నారు. రాజస్థాన్ లో అగ్రవర్ణాల ఉపాధ్యాయుని చేతిలో చనిపోయిన ఇందిరా మెగ్వాల్ కుటుంబానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే 50 లక్షల రూపాయలను, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడిని పూర్తిగా ఉద్యోగం నుండి తొలగించాలని భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా చూడాలని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మేడిపల్లి రాజకుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి అభినవ్, నాయకులు సాయి, సంజయ్, బన్నీ, రాములు, రోహిత్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకులాలలో సీట్లను పెంచాలి

### బిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వశపాక నర్సింహా



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ):తెలంగాణ ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తుందని,కేజీ నుండి పిజి వరకు ఉచిత విద్యను అందిస్తామన్నా ప్రభుత్వం గురుకులాలలో సీట్లు పెంచడంలో విఫలమయ్యిందని,పిల్లలను ఎగ్జామ్స్ రాయించి అడ్మిషన్స్ ల కోసం ఎదిరి చూస్తూ సంబంధిత స్కూల్స్ దగ్గరకు తల్లిదండ్రులు చెప్పులరిగేలా తిరుగుతున్నారన్నారు బహుజన రాజ్యాధికార సమతి రాష్ట్ర అధ్యక్షులు వశపాక నర్సింహా.జిల్లాలలో ఉన్న ఆర్సిఓ గాని ప్రిన్సిపాల్స్ గాని పట్టించుకోకుండా సెక్రెటరీ ఆఫీస్ హైదరాబాద్ కి వెళ్ళండని చెప్తే రాష్ట్ర నలుమూలలనుండి హైదరాబాద్ కి వచ్చి పడిగాపులు కాస్తున్నారన్నారు. ఆఫీసులో అధికారులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఒకప్రక్క నేమో ప్రభుత్వం బడుగువర్గాల కోసం అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్తుంది కానీ విద్య విషయంలో చాలా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. గురుకులాలలో చదువుకుంటాము అంటే అడ్మిషన్స్ ఇవ్వాలి తప్ప పిల్లలను తల్లిదండ్రులను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటూ వారిని మానసికంగా మనోభావాలను దెబ్బతినే విదంగా ప్రభుత్వం వ్యవహరించడం తగదన్నారు. వెంటనే ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాలను పెంచి చదువుకునే ప్రతి ఒక్కరికి హాస్టల్ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వము వెంటనే స్పందించి తక్షణమే చర్య తీసుకోవాలని కోరారు.

## 75 ఏళ్లు నిండిన కుల హత్యలు ఆగడం లేదు

### డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్




ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 17 (ప్రజాపాలన, ప్రతినిధి) : కుల మత నిర్మూలన లో సమాజాన్ని నడిపించాల్సిన పోయి ఉపాధ్యాయుడే కులం పేరుతో విద్యార్థిని ఖండించి హతమార్చడం హేయమైన చర్య అని డివైఎఫ్ఐ ఆసిఫాబాద్ జిల్లా కార్యదర్శి గోడిసెల కార్తీక్ అన్నారు. బుధవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల తో కార్తీక్ మాట్లాడుతూ దళిత వర్గానికి చెందిన తొమ్మిదేళ్ల ఇంద్ర మేగ్వల్ అనే బాలుడు ఉన్నత కులాల ఉపాధ్యాయుల కోసం కేటాయించిన తాగు కుండలోని నీళ్లను తాగినందుకు ఉపాధ్యాయుడు కొట్టడంతో విద్యార్థి శనివారం మరణించాడు. ఈ దారుణ సంఘటన రాజస్థాన్లోని జాలోర్ జిల్లాలోలోని "సరస్వతి విద్యా మందిర్ లో" జూలై 20న ఈ సంఘటన జరిగిందన్నారు. రాజస్థాన్ లో జరిగిన కులతత్వానికి అంటరానితనానికి మరో ఉదాహరణ తప్ప మరొకటి కాదు అని అన్నారు. 70 ఏళ్ల స్వతంత్ర భారతంలో కూడా విద్యారంగంలో కులవ్యవస్థ మారకపోవడం సిగ్గు చేటన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ తీసుకుని జాతి పై దాడి చేసిన ఆ ఉపాధ్యాయుని కఠినంగా శిక్షించాలని డివైఎఫ్ఐ జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బోర్కుటే శ్యామ్ రావు, తిరుపతి, రాకేష్ లు పాల్గొన్నారు.

## ప్రజలను దగా చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు17 (ప్రజాపాలన, ప్రతినిధి ) : కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం మోసపూరిత మాయ మాటలతో ప్రజలను దగాచేస్తు, మోసం చేస్తున్నారని, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళావేన శంకర్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తిరుమల లాడ్జిలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా ద్వితీయ మహాసభలను నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలతో అనేక ఎన్నికల్లో వాగ్దానాలు చేసి ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన పాలకులు ప్రజల సంక్షేమాన్ని విస్మరిస్తూ ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ రంగానికి కలంకం తెచ్చే విధంగా మోడీ, కెసిఆర్ ప్రభుత్వాలు రాజకీయ ఆకర్ష్ లతో సంతలో బేరం పెట్టినట్లు ప్రజా ప్రతినిధులను అంగడి పలుకులుగా మార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం బిజెపి ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నాట్లు దోబూచులాట ఆడుతూ అంతరంగికంగా బిజెపి ప్రభుత్వానికి లోపల మద్దతు ఇస్తుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర లలో ఆర్టీసీ, కరెంటు, రైలు చార్జీలతో పాటు ప్రజల నిత్యవసర వస్తువులైన వంట గ్యాస్ నూనె పెట్రోల్ డీజిల్ ధరలను 200 శాతం పెంచి చివరకు పాలపై, కూడా బడుగు బలహీన సామాన్య ప్రజల నడ్డి విరుస్తోందని అన్నారు. పాలకులు ధనబలంతో విర్రవీగి తే రాబోయే రోజులలో ప్రజా పోరాటాల తో ప్రజలు గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి బద్రి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి తిరుపతి, సభ్యులు గోపీనాథ్, జాడి గణేష్, పిడుగు శంకర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఆత్మకూరు చిరంజీవి, రవీందర్, మహిళా నాయకురాలు పంచ పులా, లక్ష్మి, వివిధ మండలాల సిపిఐ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు సన్మానం



జన్నారం, ఆగస్టు 17, ప్రజాపాలన: ప్రాథమిక వ్యవసాయ సహకార మార్కెట్ కమిటీ డైరెక్టర్ కలమడుగు గ్రామానికి చెందిన మమ్మట్టి సంతోష్ కుమార్ స్థానిక రైతులు గ్రామస్థులు బుధవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మార్కెట్ వ్యవస్థ మరింత బలోపేతం అయ్యిందని అన్నారు. గ్రామానికి తగిన విధంగా రైతులకు మార్కెట్ లో న్యాయం జరిగేలా అయన జరిపిస్తానన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం ముమ్మాటి సంతోష్ లను మంచిర్యాల జిల్లా ఏ.డి గజానంద్ ప్రమాణ స్వీకారం చేయించారని అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల కోరత పై డిఇవో వినతి



జన్నారం, ఆగస్ట 17, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం కవ్వాల గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉండడం వలన మంచిర్యాల జిల్లా డిఇవో కు బుధవారం వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కవ్వాల్ సర్పంచ్ రాథోడ్ లక్ష్మి కాలిరామ్ నాయక్, ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ స్థానిక గ్రామస్థుల కోరికకు స్పందించి మూడు రోజుల్లో ఉపాధ్యాయులను నియమిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంబాల నర్సయ్య, జానే ఎల్లయ్య, కృపాకర్, అబ్దుల్ సాజిద్, వెంకటేష్ యాదవ్. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో రక్తదాన శిబిరం: స్నేహా యూత్ సభ్యుల రక్త దానం



జన్నారం, ఆగస్టు 17, ప్రజాపాలన: రెటడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో మంచిర్యాల జిల్లా ఏరియా ఆసుపత్రిలో రక్త దాన శిబిరంలో స్నేహా యూత్ సభ్యులు రక్త దానం చేయడం జరిగిందని దూమల్ల జై కూమార్ బుధవారం అన్నారు. 75వ స్వాతంత్ర దినోత్సవం సందర్బంగా జిల్లా రెడ్ క్రాస్ మరియు వైద్య శాఖ, మంచిర్యాల, బ్లడ్ బ్యాంకు నిర్వహించిన రక్తదానం శిబిరం లో జన్నారం చెందిన స్నేహ యూత్ సభ్యులు, ఎనగందుల సన్నీ, పుట్టకొప్పులా రాజు, మర్సుకోల సాయి రక్త దానం చేయడం జరిగింది. రక్తం మునుముందు అవసరం వున్న వారు స్నేహ యూత్ సభ్యులు దుమల్ల జై కుమార్, అత్యవసర సమయంలో రక్త%శీ% అవసరం ఉన్న వారు మమ్మల్ని సంప్రదిస్తే రక్త దానం చేస్తామని తెలిపారు. రక్తదానం చేసిన సన్నీ, రాజు, సాయిని, రెడ్ క్రాస్ అధ్యక్షులు మధు సుధన్ రెడ్డి, జన్నారం మండల విద్యాధికారి ప్రసాద్ రావు, స్థానిక ఎస్ఐ పి సతీష్, స్నేహ యూత్ అధ్యక్షులు, దుమల్ల రమేష్, సభ్యులు ప్రశాంత్, శివ, ప్రవీణ్, అభినందించారు.

# హైదరాబాద్‌లో కరెంట్ పోదు..

# ఢిల్లీలో కరెంట్ ఉండదు..

(మొదటి పేజీ తరువాయి)

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మరో 10 లక్షల మందికి అదనంగా ఇవ్వబోతున్నట్లు చెప్పారు. మొత్తంగా 46లక్షల మందికి పింఛన్ అందిస్తున్నా మన్నారు. కరోనాతో కొంత ఆలస్యమైందన్నారు. 46 లక్షల పెన్షన్‌దారులకు అద్భుతమైన కొత్త కార్డులు ఎలక్ట్రానిక్ బార్‌కోడ్లతో పంపిణీ చేస్తున్నారన్నారు. మంచి నీటి కోసం ఒకప్పుడు బిందెలతో ఆడబిడ్డలు యుద్ధాలు చేస్తుండేవారని..కానీ ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. మిషన్ భగీరథతో మంచినీటి కష్టాలు తీరాయని చెప్పారు.

**మేడ్చల్ జిల్లా అవుతుందని ఊహించలేదు..**

పరిపాలన వికేంద్రీకరణతో ప్రజలకు వేగంగా సంక్షేమ కార్యక్రమాలు అందుతున్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. మేడ్చల్ జిల్లా అవుతుందని ఏనాడూ కల కనలేదని.. రాష్ట్రం ఏర్పడడం వల్లే ఇది సాధ్యమైందన్నారు. పరిపాలన ప్రజలకు ఎంత దగ్గరకు వస్తే అంత చక్కగా పనులు జరిగే అవకాశం ఉంటుందన్నారు. రంగారెడ్డి జిల్లా విభజనపై పెద్ద చర్చ జరిగిందని..వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలుగా చేస్తే భవిష్యత్‌లో బాగుంటుందని పెద్దలు చెప్పడంతో మేడ్చల్‌ను జిల్లా ప్రకటించినట్లు తెలిపారు.

## కాళేశ్వరంలో హద్దులు దాటి అవినీతి: గజేంద్ర సింగ్ షెకావత్

(మొదటి పేజీ తరువాయి)

పంపు హౌజులు మునిగిపోయాయని ఆయన చెప్పుకొచ్చారు. అసలా పంపులను సమకూర్చే సంస్థకే సాంకేతిక సామర్థ్యం లేదని ఆరోపించారు. ఇన్‌స్టాల్ చేసేటప్పుడు కూడా సరైన పద్ధతిలో చేయలేదని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ ఆ మోటార్ల మరమ్మతుల పేరుతో మళ్లీ అవినీతికి పాల్పడే ఆస్కారముందని అనుమానం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినప్పుడే వేల కోట్ల అవినీతి జరిగిందని గజేంద్రసింగ్ మండిపడ్డారు.

# నాణ్యతలో ఏమాత్రం రాజీపడొద్దు..

**నూతన సెక్రటేరియట్ పనులను పరిశీలించిన సీఎం కేసీఆర్..**



హైదరాబాద్: నాణ్యతలో ఏమాత్రం రాజీపడకుండా నూతన సెక్రటేరియట్ నిర్మాణ పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆర్‌అండ్‌బీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని, అధికారులను ఆదేశించారు. సెక్రటేరియట్ లోని అన్ని విభాగాల పనులను అద్భుతంగా, సుందరంగా తీర్చిదిద్దాలని సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న సచివాలయం నిర్మాణ పనులను ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. సెక్రటేరియట్‌లో జరుగుతున్న నిర్మాణాలన్నింటినీ ముఖ్యమంత్రి కలియతిరుగుతూ నిశితంగా పరిశీలించారు. తొలుత నిర్దేశించుకున్న డిజైన్ల ప్రకారం పనులు జరుగుతున్నాయా? అని మంత్రిని, అధికారులను సీఎం అడిగి తెలుసుకున్నారు. ఏకకాలంలో అన్ని పనులు వేగంగా పూర్తి చేయడానికి అవసరమైన అన్ని చర్యలు, జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పనులు ఆలస్యం కావద్దని పేర్కొన్నారు. స్లాబుల నిర్మాణం, భవనంపైన డూమ్స్ ఏర్పాటు, ఇంటీరియర్ పనులతోపాటు ఫర్నీచర్ విషయంలో నూతన మోడల్స్ ఎంపిక చేసుకోవాలని సీఎం సూచించారు. మంత్రుల ఛాంబర్లు, మీటింగ్ హాల్స్, యాంటీ రూమ్స్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.భవనం మధ్య భాగంలో సుమారు 2 ఎకరాల ఖాళీ స్థలంతోపాటు, సెక్రటేరియట్ ప్రాంగణంలో గ్రీనరీ, ల్యాండ్ స్కేపింగ్ పనులు అద్భుతంగా ఉండేలా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. గ్రిల్స్ నిర్మాణ పనుల నాణ్యత గురించి సీఎం ఆరా తీశారు. రెడ్ స్టోన్, డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. విజిటర్స్ లాంజ్ నిర్మాణ పనులను, సెక్రటేరియట్ వాల్ వెంబడి మట్టి ఫిల్లింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సెక్రటేరియట్ కు వచ్చే విదేశీ ప్రతినిధులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సందర్శకులకు సౌకర్యవంతంగా ఉండేలా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ జిల్లాల నుండి సెక్రటేరియట్‌కు వచ్చే ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలకు సౌకర్యంగా ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం కేసీఆర్ సూచించారు. మంత్రులు, సెక్రటరీలు, ఆయా శాఖల సిబ్బంది సౌకర్యవంతంగా పనులు చేసుకునేందుకు వీలుగా ఛాంబర్ల నిర్మాణం చేపట్టాలన్నారు. నిర్మాణంలో ఉన్న సెక్రటేరియట్ లోనే.. పనులు జరుగుతున్న తీరు గురించి సీఎం కేసీఆర్ సమీక్ష జరిపారు. పనులకు సంబంధించిన ఆల్బమ్‌ను పరిశీలిస్తూ, ఒక్కో పని గురించి సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు.సెక్రటేరియట్ పనుల పరిశీలనలో సీఎం కేసీఆర్ తోపాటు మంత్రులు, పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల వీరగాధ 'స్వరాజ్'..

# ప్రత్యేకంగా వీక్షించిన ప్రధాని మోడీ..



ఢిల్లీ: 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జాతీయ ప్రసార సంస్థ దూరదర్శన్‌లో ప్రసారమవుతున్న స్వరాజ్ ధారావాహికను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేకంగా వీక్షించారు. బుధవారం సాయంత్రం పార్లమెంట్‌లోని బాలయోగి ఆడిటోరియంలో దూరదర్శన్ రూపొందించిన స్వరాజ్ సీరియల్ ప్రత్యేక ప్రదర్శనను ప్రధాని నరేంద్ర మోడీ తన మంత్రివర్గ సహచరులతో కలిసి వీక్షించారు. రెండు ఎపిసోడ్‌లను ప్రత్యేకంగా వీక్షించారు. శివప్ప నాయక, రాణి అబ్బక్క జీవితంపై చిత్రీకరించిన రెండు ఎపిసోడ్‌లను ప్రధాని మోడీ, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, హెూంమంత్రి అమిత్ షాతోపాటు క్యాబినెట్ మంత్రులంతా వీక్షించారు.స్వరాజ్ అనేది స్వాతంత్ర్య పోరాటం, అద్భుతమైన భారతీయ చరిత్ర గురించి వివరించే సీరియల్.. ఇది అందరికీ తెలియని భారత స్వాతంత్ర్య సంగ్రామ కథలను చూపించే 75 ఎపిసోడ్‌ల దారావాహిక. ఇది ఆగస్టు 14 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 9 గంటల నుంచి 10 గంటల వరకు డీడీ నేషనల్‌లో ప్రసారం అవుతోంది. ఈ సీరియల్‌ను హిందీ సహా తొమ్మిది ప్రాంతీయ భాషలలో ప్రసారం చేస్తున్నారు. తమిళం, తెలుగు, కన్నడ, మలయాళం, మరాఠీ, గుజరాతీ, ఒరియా, బెంగాలీ, అస్సామీలతో పాటు ఇంగ్లీష్‌లో కూడా డబ్ చేశారు. ఆజాదీ కా అమృత్ మహెూత్సవ్ వేడుకల్లో భాగంగా.. స్వాంతంత్ర్య యోధుల పోరాట ఘట్టాలను ప్రసారం చేస్తున్న సంగతి తెలిసిందే.ఈ సీరియల్ ప్రాంతీయ భాషల్లో దూరదర్శన్ ప్రాంతీయ ఛానెల్‌లలో ఈ నెల 20 నుంచి ప్రసారం కానుంది. ఈ నెల 20 నుంచి ప్రతి శనివారం ఉదయం 11 గంటలకు ఆల్ ఇండియా రేడియోలో కూడా ప్రసారం కానుంది. 1498లో భారతదేశంలో వాస్కో-డ-గామా ఆగమనంతో ఈ సీరియల్ ప్రారంభమై.. రాణి అబ్బక్క, బక్షి జగబంధు, తిరోట్ సింగ్, సిద్ధు ముర్ము, కన్హు ముర్ము, శివప్ప నాయక, కన్హోజీ ఆంగ్రే, రాణి గైడిన్లియు, తిల్కా మాఝీ, రాణి లక్ష్మీబాయి, మహారాజ్ శివాజీ, తాత్యా తోపే, మేడమ్ భికాజీ వంటి స్వాతంత్ర్య సమరయోధులు, పోరాటంలో పాలు పంచుకున్న వారి వీర గాధలను ప్రసారం చేయనుంది.

# తగ్గిన వెండి, బంగారం ధరలు




ముంబై, ఆగస్టు 17, :రెండు రోజులుగా స్థిరంగా కొనసాగుతోన్న బంగారం ధరలు బుధవారం కాస్త తగ్గాయి. అంతకుముందు వరుసగా రెండు రోజులు ఏకంగా రూ. 440 పెరిగిన బంగారం ధర తర్వాత స్థిరంగా కొనసాగాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడం బంగారం కొనుగోలుకు డిమాండ్ ఉన్న తరుణంలో గోల్డ్ రేట్ తగ్గడం వినియోగదారులకు కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. అయితే ఈ తగ్గుదుల కొనసాగుతుందా లేదా ఒక్కరోజుకే పరిమితమవుతుందా.? అనేది వేచి చూడాలి. ఇదిలా ఉంటే బుధవారం దేశ వ్యాప్తంగా పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో ఓ లుక్కేయండి..దేశ రాజధాని న్యూఢిల్లీలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 48,150 కాగా, 24 క్యారెట్లు రూ. 52,530 వద్ద కొనసాగుతోంది.దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్స్ ధర రూ. 48,000 వద్ద ఉండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 52,360 గా ఉంది.కర్ణాటక రాజధాని బెంగళూరులో 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 48,050 కాగా, 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 52,420 వద్ద కొనసాగుతోంది.తమిళనాడు రాజధాని చెన్నైలో 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 48,550 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్స్ ధర మాత్రం పెరిగింది. తులంపై రూ. 350 పెరిగి,రూ. 52,960గా ఉంది. తెలుగు రాష్ట్రాల్లో ధరలు ఎలా ఉన్నాయంటే..


హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 48,000 కాగా, 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 52,360 వద్ద కొనసాగుతోంది.విజయవాడలో 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 48,000 వద్ద కొనసాగుతుండగా, 24 క్యారెట్ల గోల్డ్ ధర రూ. 52,360 గా ఉంది.సాగర తీరం విశాఖపట్నంలో 22 క్యారెట్ల బంగారం ధర రూ. 48,000 కాగా, 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 52,360 వద్ద కొనసాగుతోంది.

వెండి ధరల విషయానికొస్తే..

వెండి ధరలోనూ తగ్గుదల కనిపించింది. దేశంలోని అన్ని ప్రధాన నగరాల్లో వెండి ధరలు తగ్గాయి. ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 57,800గా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ. 1400 తగ్గి రూ. 63,400 వద్ద కొనసాగుతోంది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 63,400గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలోనూ రూ. 63,400 వద్ద కొనసాగుతోంది.

# అమాయక బాలలపై అఘాయిత్యాలు

ఛండీఘడ్, ఆగస్టు 18, :అన్నెం పున్నెం ఎరుగని అమాయకబాలలపై అఘాయిత్యాలు ఆగటం లేదు..ముక్కుపచ్చలరాని చిన్నారులను అతి క్రూరంగా చిదిమేస్తున్నారు మానవ మృగాలు..ఎన్ని చట్టాలు, ఎన్ని కఠిన శిక్షలు అమలు చేస్తున్నప్పటికీ కామాంధులకు కళ్లు తెరుచుకోవటం లేదు.. మరో ఆరేళ్ల బాలికను అతి కిరాతంగా అత్యాచారం చేసిన హతమార్చారు దుండగులు. దేశమంతటా 75వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వజ్రోత్సవాల వేడుకలు జరుగుతుండగా, మరోవైపు ఆరేళ్ల చిన్నారిని చెరబట్టాడో కామాంధుడు.. ఈ ఘటన హర్యానాలోని పానిపట్ ప్రాంతంలో తీవ్ర కలకలం రేపుతోంది. హర్యానాలోని పానిపట్ ప్రాంతంలోని డ్రెయిన్ సమీపంలోని నిర్జనప్రదేశంలో ఆరేళ్ల బాలిక మృతదేహం లభించింది. 40 ఏళ్ల వలస కూలీని బాలికను అపహరించి, అత్యాచారం చేసి, హత్య చేసినట్టుగా గుర్తించిన పోలీసులు.. నిందితుడిని అరెస్టు చేశారు. నిందితుడు ఈశ్వర్‌సింగ్ ఉత్తరాఖండ్‌లోని చమోలీకి చెందినవాడని, పానిపట్‌లోని దాబాలో పని చేస్తూ 15 ఏళ్లుగా ఇక్కడే నివసిస్తున్నాడని పోలీసులు తెలిపారుపోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈ సంఘటన ఆగస్టు 15న చోటు చేసుకుంది. ఆ రోజు సాయంత్రం 6 ఏళ్ల బాలిక, తనకంటే రెండేళ్లు చిన్నవాడైన తన తమ్ముడితో కలిసి పానిపట్‌లోని తమ ఇంటికి సమీపంలోని పార్కులో ఆడుకుంటుంది. అప్పుడే చిన్నారిపై కన్నేసిన కామాంధుడు.. పార్కులో ఆడుకుంటున్న బాలికకు బిస్కెట్లు కొనిస్తానని మాయమాటలు చెప్పి తీసుకెళ్లాడు.. సెక్టార్ 25లోని నిర్మానుష్య ప్రదేశంలో బాలికను అత్యాచారం చేసి హత్య చేశాడని పోలీసులు తెలిపారు. ఆ తర్వాత బాలిక గొంతుకోసి హత్య చేసి అక్కడి నుంచి పారిపోయాడని వెల్లడించారు. బాలిక కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు సమీపంలోని ఫ్యాక్టరీల్లోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా నిందితులు చిన్నారిని తీసుకెళ్లినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. సీసీ ఫుటేజ్ దృశ్యాల ఆధారంగా నిందితుడి అదుపులోకి తీసుకున్నారు. పోస్టుమార్టం అనంతరం బాలిక మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. అత్యాచారం అనంతరం చిన్నారిని గొంతుకోసి హత్య చేసినట్లు పోస్ట్‌మార్టం నివేదికలో వెల్లడైంది.అదే రోజు సాయంత్రం పానిపట్‌లోని సెక్టార్ 25లోని జింఖానా క్లబ్ సమీపంలో నిందితుడిని అరెస్టు చేశారు. అతడిపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు.కస్టడీకి అప్పగించింది.



ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 18, ఆగష్టు 2022

## ప్రజాస్వామ్యం గుట్టు అంబేడ్కర్‌కు ఆనాడే తెలుసు!

'ఆజాదీ కా అమృతోత్సవ్' సందర్భంగా ప్రజాస్వామ్యంలో వారసత్వ రాజకీయాల గురించి చర్చ జరుగుతున్నది. నిజానికి అనేక మూడో ప్రపంచ దేశాల్లో ప్రజాస్వామ్య విరుద్ధంగా, వంశ పారంపర్యత దశాబ్దాలుగా పాతుకుపోయి ఉన్నది. వాజపేయి, మోదీ బ్రహ్మచారి ప్రధానులు గానీ, బీజేపీలోనూ డజన్ల కొద్దీ పాలక కుటుంబాలు ఉన్నాయి. వారు ఇతర పార్టీల కుటుంబాల్నీ ఆకర్షిస్తున్నారు. కాబట్టి ఇది వ్యక్తిగత స్వార్థం వల్ల అంటే సరిపోదు. దీనికి వెనక చారిత్రక, రాజకీయ ప్రాతిపదిక ఏమిటో చూడాలి. మన దేశంలో ఆధునిక ప్రజాస్వామ్య భావనలూ, వ్యవస్థలూ బ్రిటిష్ పార్లమెంటరీ ప్రజాస్వామ్యం చేతనే ప్రభావితమైనాయన్నది విదితమే. నేడు ఏ చర్చ జరిగినా అంబేడ్కర్‌ని ఉటంకించటం సర్వసాధారణం. కాబట్టి ఈ అంశంపై అంబేడ్కర్ ఏమన్నారో చూద్దాం: 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యం పైకి కన్పించినట్టు అత్యుత్తమమైనదేమీ కాదు. తస్మాత్ జాగ్రత్త!' అని ఆయన హెచ్చరించారంటే నమ్మగలరా? అంతేకాదు. 'జాతీయవాదం' తమకు సామాజిక ఆర్థిక సమానత్వాన్ని ఇవ్వదని, అలాంటి 'జాతీయ రాజ్యం' యాజమాన్య వర్గాల ఆధిపత్యంతో కూడి, శ్రామికవర్గాల పాలిటి శత్రువుగా మారుతున్నదనీ, ఆ వర్గాలు 'జాతీయవాదం' పేరిట అత్యంత నీచమైన దోపిడీకి బలవుతున్నారని, 'జాతీయవాదం' కోసం సర్వస్వాన్ని త్యాగం చేయటం పాపమని ఆయన ఎత్తి చూపారు. తనే స్థాపించిన 'భారత కార్మిక సమాఖ్య' ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన 'ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ వర్కర్స్ స్టడీ క్యాంప్' (1943 సెప్టెంబరు 8–17) ముగింపుగా అంబేడ్కర్ చేసిన ప్రసంగంలో ఆయన ఈ మాటలు చెప్పారు. ర్గం, కులం – ఈ రెండింటిలో పీడితుల సమీకరణకు ఏది ప్రాతిపదిక? ఈ విషయంలో అంబేడ్కర్ అనేక ప్రయోగాలు చేసారు. ఆలిండియా షెడ్యూల్డ్ కాస్ట్ ఫెడరేషన్ (1942) ఏర్పాటు తెల్సినంతగా 1956 అక్టోబరులో ఆ ఫెడరేషన్ రద్దు, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా స్థాపన నిర్ణయాలు అంబేడ్కరే తీసుకొన్నారని అంతగా తెలియవు. పై రెంటికీ మధ్య ఆగష్టు 1936లో 'ఇండిపెండెంట్ లేబర్ పార్టీ' (ఐ.ఎల్.పి) ఏర్పడిందనీ, దానిపై బ్రిటనులో ఒక అధికారపార్టీగా ఉన్న లేబర్ పార్టీ ప్రభావం, లేబర్ %--%ఫేబియన్ సోషలిజం, కీనేసియన్ ఎకనామిక్స్ ముద్ర ఉండేవనీ ఇక్కడ గుర్తు పెట్టుకోవాలి. ఆనాటి రాజకీయ పూర్వరంగం ఇదీ: రష్యా విప్లవం (1917) తర్వాత సోషలిజం భావన, ఆ ప్రాబల్యం వల్ల హిట్లరు సైతం 'నేషనల్ సోషలిజం' పేరిట అమల్లోపెట్టిన ఫాసిస్టు జాతీయ భావజాలం చర్చలో ఉన్నవి. బ్రిటిష్ లేబర్ పార్టీ (ఒక దశలో 50శాతం ఓట్లతో) ఫేబియన్ సోషలిజంతో ఉండేది. అప్పటికే రెండో ప్రపంచ యుద్ధం మొదలవటంతో వారేకాక బ్రిటిష్ పాలకవర్గాలు మొత్తం ఫాసిస్ట్ వ్యతిరేక శిబిరంలో ఉండేవి. అంబేడ్కర్ మార్క్సిస్టు కాదు. కానీ ఆయనపైనా ఈ ప్రభావాలుండేవి. ఈ నేపథ్యంలోంచి అంబేడ్కర్ ప్రసంగం మొదట్లోనే ఇలా అన్నారు: 'సుదీర్ఘమైన, రక్తపాతంతో కూడిన పోరాటం తర్వాత, నిరంకుశ సార్వభౌములను తొలగించి, ఆ స్థానంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం అని పిలువబడే వ్యవస్థ ఏర్పడింది. ఇది ప్రభుత్వ వ్యవస్థల్లో అత్యుత్తమమైనదనీ, అందరికీ స్వేచ్ఛ, ఆస్తి హక్కులు, సౌఖ్యం కొనితెస్తుందనీ భావించారు. ఐతే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విశ్వవ్యాప్తంగా ఆమోదించబడి శతాబ్దం కూడా గడవకముందే దానిపై తిరుగుబాటు జరగడం ఆశ్చర్యకరం'. యూరపులో ప్యూడలు వ్యతిరేక విప్లవాల ఫలితంగా (పార్లమెంటరీ) ప్రజాస్వామ్యం ఏర్పడిందని, 'అలాటి యూరపులోనే తిరుగుబాటు' ఆ శతాబ్దిలోపే వచ్చిందని చెప్తూ, ఎందుకొచ్చిందో వివరించారు: 'పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేసింది 'కాంట్రాక్ట్ స్వేచ్ఛ' అన్న భావన. ఇందులో ఎటువంటి సందేహమూ లేదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఆర్థిక అసమానతలను విస్మరించింది. కాంట్రాక్టులో ఉన్న పార్టీలు(పక్షాలు) అసమానులైతే, వారిపై ఆ కాంట్రాక్ట్ స్వేచ్ఛ ఫలితాలెలా ఉంటాయో పట్టించుకోలేదు. కాంట్రాక్ట్ స్వేచ్ఛ బలవంతులకు బలహీనులను మోసం చేసే అవకాశం ఇచ్చినా ఫర్వాలేదన్నట్టు వదిలేసింది. ఫలితంగా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం స్వేచ్ఛకోసం నిలబడే క్రమంలో పేదల, అణగారిన, వంచిత వర్గాల పట్ల ఆర్థిక అన్యాయాలను పెంచుకొంటూ పోయింది'. ఇది చెప్పింది ప్యూడలు వ్యతిరేక విప్లవాల, యూరపు అనుభవాల గురించి. కానీ మనదేశంలో అలాంటి విప్లవాల ఫలితంగా కాక, వలస పాలకులకూ దేశీ (దళారీ) పాలక వర్గాలకూ మధ్య కుదిరిన 'అధికార మార్పిడి రాజీ' ఫలితంగా 1947లో 'అర్ధరాత్రి స్వతంత్రం' వచ్చింది. అటు సామ్రాజ్యవాదులతో ఇటు దేశీ పాలకవర్గాలతో కుదుర్చుకొన్న మన 'డబుల్ కాంట్రాక్ట్ వ్యవస్థ'లో 75 ఏళ్లు దొర్లిపోయాయి. ఈ మధ్యలో నానాటికీ మరింత వేగంగా, దారుణంగా బిలియనీర్ల సంఖ్యా, పేదరికమూ, అంతరాలూ పెరిగిపోయాయి. అంబేడ్కర్ ఇలా అంటారు: 'అన్ని రాజకీయ సమాజాలూ రెండు వర్గాలుగా–పాలకులు, పాలితులుగా–విడిపోయి ఉంటాయి. ఈ చెడు ఇక్కడితో ఆగిపోతే బాగుండును. దురదృష్టమేమిటంటే పాలకులు ఎల్లవేళలా పాలకవర్గం నుండే తీసుకోబడతారు. పాలితవర్గం ఎప్పటికీ పాలకవర్గంగా ఎదగదు. ఈ విభజన ఇలా దొంతరలుగా ఘనీభవించిపోతుంది. ప్రజలు తమను తాము పరిపాలించుకోరు. పాలకులకే వదిలేసిన ప్రభుత్వం తమదని మర్చిపోతారు. అందువల్ల పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఏనాడూ 'ప్రజల యొక్క, ప్రజల చేత ప్రభుత్వం' కాదుబీ అందుకే అది 'ప్రజల కోసం' ప్రభుత్వమూ కాదు. ప్రజాదరణ గల ప్రభుత్వం అంటూ ఎన్ని హంగులూ ఆర్భాటాలూ ఉన్నా, పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నిజానికి వంశ పారంపర్య పాలకవర్గం ద్వారా వంశ పారంపర్య పాలితవర్గంతో కూడిన ప్రభుత్వమే. రాజకీయ జీవనాన్ని ఇలా దుర్మార్గంగా నిర్మించటం వల్లే పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ఘోరంగా విఫలమైంది'. 'కార్మిక వర్గాలు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థలో జీవించవలసి వస్తే, దానిని వారి ప్రయోజనం కోసం మార్చడానికి సాధ్యమైనంత ఉత్తమ మార్గాలను రూపొందించాలి. శ్రామికవర్గం పాలకవర్గంగా మారాలి. కార్మిక పార్టీని రాజకీయ పార్టీగా నిర్వహించాలి. లేబర్ ప్రభుత్వం లైసెజ్ ఫెయిర్ (స్వేచ్ఛావిపణి) ప్రభుత్వం కారాదు. తప్పనిసరిగా ప్రభుత్వ అదుపు ఉండే వ్యవస్థగా ఉండాలి. దానికి తగ్గట్టు కార్మిక వర్గాల్ని పాలక తరగతి స్థాయికి పెంచాలిబీ ప్రభుత్వాన్ని కైవసం చేసుకోవాలనే ఆశయం పెంచుకోకపోవడం కార్మికవర్గం తమపై తాము చేసుకున్న నేరం' అని అన్నారాయన. ఈ మాటలు కార్ల్ మార్క్స్ 'కమ్యూనిస్ట్ మానిఫెస్టో'ను గుర్తు చేస్తాయి. శ్రామిక వర్గాల్లో ప్రతి ఒక్కరూ రూసో సామాజిక ఒప్పందం, మార్క్స్ కమ్యూనిస్ట్ మేనిఫెస్టో, జాన్ స్టువర్ట్స్ మిల్ ఆన్ లిబర్టీ వంటి ఆధునిక రాజకీయ రచనల్ని చదవాలనీ, కానీ వారు రాజుల రాణుల మాయ కథల మత్తుకి బానిసలైనారనీ చెప్పారు. ఇవి 1943లో ఆయన ఎంతో ఆలోచించి చేసిన ఒక కీలకోపన్యాసంలో వివరించిన భావనలు.

# నేటి పాట్నా రేపటి ఢిల్లీ కాగలదా?



మహారాష్ట్రలో అనూహ్యంగా శివసేన చీలిపోయి బిజెపితో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి తిరుగులేదనే అభిప్రాయం అంతటా తలెత్తింది. త్వరలో బిహార్, పంజాబ్, తెలంగాణలో కూడా మహారాష్ట్ర తరహా పరిణామాలు తలెత్తనున్నాయని బిజెపి నేత ఒకరు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సమితిలో కూడా ఏకనాథ్ షిండేలు ఉన్నారని బిజెపి నేతలు బాహాటంగా ప్రకటించారు. పశ్చిమ బెంగాల్‌లో ఒక మంత్రి స్థావరాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు చేసి అరెస్టు చేసిన తర్వాత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ స్వరంలో మార్పు కనపడింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ నేత శరద్ పవార్ కూడా భీతావహులై ఉన్నారని కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు చెప్పారు. దేశంలో అనేక పార్టీల నేతలు ప్రధాని మోదీకి స్నేహహస్తం చాచడం తప్ప మార్గం లేదని భావిస్తున్నారు. పార్లమెంట్‌లో కూడా ప్రతిపక్షాలు కలిసికట్టుగా పోరాడలేని పరిస్థితి స్పష్టంగా కనపడుతోంది. ఈ పరిస్థితుల్లో బిహార్‌లో నితీశ్ కుమార్ ఎన్డీఏను వదుల్చుకుని రాష్ట్రీయ జనతాదళ్‌తో చేతులు కలిపి ప్రభుత్వం ఏర్పాటు చేయడం అనేది అత్యంత సాహసోపేత నిర్ణయం తప్ప మరేమీ కాదు. ఒకప్పుడు తన సారథ్యంలో జూనియర్ భాగస్వామిగా ఉన్న బిజెపి 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తన పార్టీ కంటే ఎక్కువ సీట్లు సాధించిన తర్వాత నితీశ్ కుమార్ బలహీనుడయ్యారు. రాంవిలాస్ పాశ్వాన్ కుమారుడు చిరాగ్ పాశ్వాన్ ఎన్డీఏ నుంచి వైదొలగి జెడి(యు) కు వ్యతిరేకంగా పోటీ చేయడంతో నితీశ్ కేవలం 43 సీట్లు మాత్రమే సాధించగలిగారు. చిరాగ్ పాశ్వాన్ వెనుక బిజెపి పెద్దల హస్తం ఉన్నదని ఆయన గ్రహించకపోలేదు. తన ప్రాధాన్యత రోజురోజుకూ తగ్గిపోవడం, బిజెపిలో తనకు మిత్రులైన సుశీల్ మోడీ లాంటి వారిని ప్రక్కకు తప్పించడం, తన మంత్రివర్గంలో బిజెపి మంత్రులు తనను సంప్రదించకుండా స్వతంత్ర నిర్ణయాలు ప్రకటించడం, చివరకు తన పార్టీకి చెందిన ఆర్‌సిపి సింగ్‌నే తనకు వ్యతిరేకంగా మార్చే ప్రయత్నం చేయడంతో బిజెపిని నితీశ్ వదుల్చుకున్నారని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. నితీశ్ కనుక బిజెపిని వదుల్చుకోకపోతే ఏమి జరిగేది? బిజెపి తప్పకుండా నితీశ్‌ను వదుల్చుకునేది. ఆర్‌సిపి సింగ్‌నో, మరొకరినో ఏకనాథ్ షిండేగా మార్చి జనతాదళ్ (యు)ను చీల్చేది అని వారు అంటున్నారు. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, గోవా, కర్ణాటక, ఈశాన్య రాష్ట్రాల్లో జరిగిన పరిణామాలు సహజంగానే నితీశ్‌లో అనుమానాలు రేకెత్తించాయనడంలో సందేహం లేదు. కనుక తాడో పేడో తేల్చుకునేందుకే నితీశ్ ఎన్డీఏ నుంచి వైదొలగి ఆర్‌జెడితో చేతులు కలిపి సంపూర్ణ మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటు చేశారనడంలో సందేహం లేదు. ఎన్డీఏ నుంచి గతంలో తెలుగుదేశం, అకాలీదళ్, శివసేన వైదొలగాయి కాని ఆ పార్టీలు వైదొలగడానికీ నితీశ్ కుమార్ వైదొలగడానికి చాలా తేడా ఉన్నది. బిజెపితో నితీశ్ చాలా సంవత్సరాలుగా స్నేహం చేశారు. బిహార్‌లో బిజెపి బలోపేతం కావడానికి ఆయన ఒక రకంగా కారకులయ్యారు. జార్జి ఫెర్నాండెజ్‌తో కలిసి సమతా పార్టీ ఏర్పాటు చేసి వాజపేయి మంత్రివర్గంలో వ్యవసాయమంత్రిగా ఉన్నారు. జనతాదళ్(యు)ను స్థాపించి 2005లో బిజెపి మద్దతుతో ముఖ్యమంత్రి అయ్యారు. అయితే బిజెపి తనకు అనుకూలంగా, తన ప్రయోజనాలకు అనుగుణంగా పనిచేసేంత వరకే ఆయన ఆ పార్టీతో స్నేహం నిలుపుకున్నారు. తనపై మతతత్వ ముద్ర రాకుండా చూసుకోవడమే కాదు, అనేకసార్లు స్వంత గొంతుకను వినిపించారు. గుజరాత్ అల్లర్లను వ్యతిరేకించారు. 2013లో నరేంద్రమోదీని ప్రధానమంత్రి పదవికి అభ్యర్థిగా ప్రకటించినప్పుడు ఆయన బిజెపితో తెగతెంపులు చేసుకుని ఆర్‌జెడి, కాంగ్రెస్‌తో మహాఘట్ బంధన్ ఏర్పాటు చేశారు. దేశంలో మోదీ ప్రభంజనాన్ని గమనించి 2017లో ఆయన ఘట్ బంధన్ నుంచి విడివడి మళ్లీ బిజెపికి స్నేహహస్తం చాచారు. 2019లో మోదీ%--%నితీశ్ కూటమి వల్ల లోక్‌సభలో మొత్తం 40 సీట్లలో 39 సీట్లు రెండు పార్టీలు గెలుచుకోగలిగాయి. అయితేనేం మోదీ గతంలో నితీశ్ తనకు వ్యతిరేకంగా వ్యవహరించిన విషయం గమనించి ఆయనను తొక్కిపెట్టే ప్రయత్నం చేయడం వల్ల 2020 అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఆయనను నియంత్రించే స్థితికి రాగలిగింది. మోదీ గతాన్ని అంత తేలిగ్గా మరిచిపోయే వ్యక్తి కాదు. కాని నితీశ్ కుమార్ అనూహ్యంగా ఎన్డీఏను వదుల్చుకుంటారని మోదీ కూడా ఊహించి ఉండకపోవచ్చు. బిహార్‌లో 2025 వరకు అసెంబ్లీ ఎన్నికలు లేవు కనుక నితీశ్ కుమార్ ప్రభుత్వాన్ని కేంద్రంలోని బిజెపి ఏమీ చేయలేకపోవచ్చు. ఈలోపు 2024 లోక్‌సభ ఎన్నికల్లో మరోసారి నరేంద్రమోదీ ప్రభంజనం బిహార్‌లో వీచకుండా జెడి(యు), ఆర్‌జెడి, కాంగ్రెస్, హిందూస్తానీ ఆవామ్ మోర్చా, వామపక్ష పార్టీలతో కూడిన కూటమి అడ్డుకట్ట వేసే అవకాశాలున్నాయి. బిహార్‌లో ఆర్‌జెడి%--%జెడి(యు) కూటమి బలమైన సామాజిక కూటమిగా మారేందుకు ఆస్కారం ఉన్నది. ఆర్‌జెడికి యాదవ్, ముస్లింల బలమైన మద్దతు ఉన్నది. లాలూ ప్రసాద్ జైల్లో ఉన్నప్పుడే 2020 అసెంబ్లీ ఎన్నికల్లో తేజస్వి యాదవ్ ఈ విషయాన్ని రుజువు చేసుకోగలిగారు. మరో వైపు నితీశ్ కుమార్ యాదవేతర బలహీన వర్గాల మద్దతు కూడగట్టగలరని, దీనివల్ల దాదాపు 40 శాతం సామాజిక పునాది ఈ రెండు పార్టీలకు లభిస్తుందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ, బహుజన సమాజ్ పార్టీల మధ్య ఐక్యత అనేక కారణాల వల్ల విజయవంతం కాకపోవచ్చు కాని బిహార్‌లో జెడి(యు), ఆర్‌జెడి ఐక్యత విజయవంతం అయ్యేందుకు ఆస్కారం ఉన్నది. నితీశ్ కుమార్, లాలూ ప్రసాద్ యాదవ్‌లకు విద్యార్థి రాజకీయాలనుంచే కలిసి పనిచేసిన చరిత్ర ఉన్నది. ఇద్దరూ రాంమనోహర్ లోహియా, జయప్రకాశ్ నారాయణ్ శిష్యులే. ఈ రెండు పార్టీలు మరోసారి సామాజిక శక్తుల ఐక్యతను, చైతన్యాన్ని కలిగించేందుకు కృషి చేసే అవకాశాలూ లేకపోలేదు. బిజెపి బలంగా పోటీలో నిలదొక్కుకోవాలంటే ఈ రెండు పార్టీలకు మించి సామాజిక సమీకరణలకు ఇప్పటికే ఎత్తుగడలు వేయాల్సి ఉన్నది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపికి 17 సీట్లు దక్కాయి, నితీశ్ కుమార్ మూలంగా మరో 16 సీట్లు, లోక్‌జనశక్తి మూలంగా 3 సీట్లు ఎన్డీఏ ఖాతాలో జమ అయ్యాయి. ఎన్డీఏ నుంచి నితీశ్ నిష్క్రమణ మూలంగా 2024 ఎన్నికల్లో మళ్లీ ఈ ఫలితాలు పునరావృతం అయ్యే అవకాశాలు లేవని బిహార్‌లో బిజెపి గట్టి పోటీ ఎదుర్కోవాల్సి వస్తుందని పరిశీలకులు భావిస్తున్నారు. అంతేకాక బిహార్‌లో జరిగిన పరిణామం ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, జార?ండ్, ఒడిషాలో పడే అవకాశాలు లేకపోలేదు. ఒక్కో ప్రతిపక్ష ప్రభుత్వాన్ని కూలద్రోస్తూ వస్తున్న మోదీ దూకుడుకు బిహార్ పరిణామం అడ్డుకట్ట వేయవచ్చు. ఈ రీత్యా మోదీ ఎదుర్కొనే మూడో లోక్‌సభ ఎన్నికలకు ముందు బిహార్‌లో జరిగింది కీలక పరిణామంగా భావించవచ్చు. ఇప్పటి వరకూ మోదీని జాతీయ స్థాయిలో ఎదుర్కోగలిగిన నేత ఎవరూ గత ఎనిమిదేళ్లలో ఆవిర్భవించలేదు. ముఖ్యంగా ఉత్తరాదిలో ఆయనను ఢీకొనగలిగిన నేత ఎవరూ లేరు. రాహుల్ గాంధీని బిజెపి నేతలే ముందుకు నెట్టడం వల్ల ఆయన కాల్పనిక ప్రత్యర్థిగా మిగిలిపోయారు కాని ఆయన నిజమైన ప్రత్యర్థి కానే కాదు. మమతా బెనర్జీ, శరద్ పవార్ స్వరాలు బలహీనంగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో నితీశ్ కుమార్ జాతీయ స్థాయిలో మోదీకి ప్రత్యర్థిగా మారేందుకు ప్రయత్నించవచ్చు. వెనుకబడిన వర్గాలకు చెందిన నితీశ్ కుమార్ తిరుగుబాటు మూలంగా ఉత్తరాదిన వెనుకబడిన, బలహీన వర్గాల్లో చైతన్యం రాజుకునేందుకు ప్రయత్నాలూ సాగించవచ్చు. మోదీ ఉధృతి వల్ల క్రుంగిపోయి ఉన్న అనేక పార్టీలకు నితీశ్ కుమార్ ఆశాదీపంగా కూడా కనపడవచ్చు. ఎలెక్ట్రానిక్ ఇంజనీరింగ్ చదివిన నితీశ్ కుమార్ దేశంలో అనేక మంది నేతలకంటే విద్యాధికుడు. ఆయనపై వారసత్వ పాలనకు సంబంధించి కానీ, అవినీతికి సంబంధించి కానీ ఎలాంటి ఆరోపణలు లేవు. కనుక ఈడీ దాడులకు గురయ్యే అవకాశాలులేవు. దాదాపు 15 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా పరిపాలనా అనుభవం ఉన్న, 24 గంటలు రాజకీయాలలో గడిపిన నేతగా నితీశ్ కుమార్ జాతీయ స్థాయిలో ఎలాంటి ప్రభావం చూపగలరో 2024 ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ తెలుస్తుంది. బిహార్ పరిణామాల వల్ల బిజెపికి 2024 ఎన్నికల్లో కనీసం ఆ రాష్ట్రంలో 20సీట్లకు పైగా నష్టం వచ్చే అవకాశాలున్నాయని అంచనాలు వినపడుతున్నాయి. ఉత్తరాదిన అనేక రాష్ట్రాల్లో బిజెపి ఇప్పటికే అత్యధిక స్థాయిలో సీట్లు గెలుచుకుంది కనుక ఈ సీట్లు తగ్గే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయని ప్రతిపక్షంలో ఆశావహులు భావిస్తున్నారు. బహుశా ఈ పరిణామాన్ని ఊహించినందువల్లనేమో బిజెపి తెలంగాణ, ఒడిషా, పశ్చిమ బెంగాల్‌లలో తన ఉధృతి పెంచాలని నిర్ణయించినట్లు కనపడుతోంది. బిహార్ పరిణామం చూసి దేశంలో చాలా మంది మోదీ వ్యతిరేకులు ఎంతో ఉత్సాహాతిరేకాన్ని, ఉబలాటాన్ని ప్రదర్శిస్తున్నారు. మోదీకి వ్యతిరేకంగా ఒక చిన్న కొమ్మ వీచినా ఇంట్లో కూర్చుని సంతోషపడే వారు మన దేశంలో ఎక్కువ. నేటి పాట్నా రేపటి ఢిల్లీ అని ఇప్పటికే వారు ప్రకటిస్తున్నారు. కాని ఇది అతిశయోక్తి తప్ప మరేమీ కాదు. ఇప్పుడున్న నేతల్లో నితీశ్ కుమార్ ప్రధాని మోదీకి మెరుగైన ప్రత్యర్థిగా కనిపించవచ్చు. అయితే మోదీకి వ్యతిరేకంగా, దేశంలో కకావికలైన అనేక శక్తులను కూడగట్టుకోవడం అంత సులభం కాదు. ముఖ్యంగా మోదీ దేశంలో ఒక సామాజిక శక్తిగా, బలమైన భావజాలానికి ప్రతినిధిగా అవతరించిన నేపథ్యంలో సుసంఘటిత ప్రత్యామ్నాయాన్ని నిర్మించగల శక్తి నితీశ్ కుమార్‌కు ఉన్నదా? కుప్పకూలిన కాంగ్రెస్ పునరుత్థానం ఎంతో కొంత జరగకుండా దేశంలో ఏ సామాజిక, రాజకీయ మార్పు అయినా సాధ్యమా?

## తెలుసుకో విద్యార్థి..!



చదువుకు త్యాగము
పాఠశాలకు పుస్తకము
ఆలోచనకు మస్తిష్కము
తెలుసుకో.. విద్యార్థి ..!!

నిరంతర అధ్యయనం
జీవితములో విజయము
గెలుపుతో గౌరవము
తెలుసుకో.. విద్యార్థి..!!

అమ్మ చేతి కమ్మదనం
నాన్న మనస్సు తీయదనం
ఎదుగుదలే వారి గొప్పదనం
తెలుసుకో.. విద్యార్థి...!!

గురువులే దైవము
జ్ఞానమే మార్గము
శ్రమయే జీవితము
తెలుసుకో.. విద్యార్థి..!!

ఆటపాటలతో ఆరోగ్యం
పాఠశాలే మహాభాగ్యం
వదులుకుంటే అనారోగ్యం
తెలుసుకో... విద్యార్థి..!

చదువును ప్రేమించుము
తెలివిని సంపాదించుము
సాధించు సామర్థ్యము
తెలుసుకో... విద్యార్థి...!

ఉన్నతమైన చదువులు
జీవితానికి వెలుగులు
అమ్మానాన్నల కలలు
తెలుసుకో... విద్యార్థి..!

ఉద్యోగమే ధ్యేయం
అభివద్ధే సాధనం
ఉన్నతమైన లక్ష్యం
తెలుసుకో... విద్యార్థి..!

తోటివారికి సహాయము
తోడబుట్టిన వారి ఆధారము
ఆప్తులకు నమ్మకము
తెలుసుకో... విద్యార్థి..!

వదలకు సత్యము
ప్రవర్తించు న్యాయము
కలిగి ఉండు ధర్మము
తెలుసుకో... విద్యార్థి..!

– కొప్పుల ప్రసాద్

# సామాజిక సేవలో ఎల్లవేళలా చల్మెడ

## గాంధీ చేతికాగితపు పరిశ్రమ అధినేత రఘునందన్ రావు



కరీంనగర్ ఆగస్టు 17 ప్రజాపాలన ప్రతినిధి :కరీంనగర్ జిల్లాలో తన వంతు కృషిగా కరీంనగర్ జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం చల్మెడ ఆనందరావు మెడికల్ కళాశాలను ప్రారంభించి ఎందరో పేదలకు వైద్య సేవలు అందిస్తున్న చల్మెడ మెడికల్ కళాశాల అధినేత లక్మినరసింహారావు సేవలు మరువ లేనివని గాంధీ చేతికాగితపు పరిశ్రమ అధినేత జోగినపల్లి రఘునందన్ రావు కొనియాడారు. చల్మెడ మెడికల్ కళాశాల అధినేత చల్మెడ లక్మినరసింహారావు శ్రీమతి సునీల దంపతుల వివాహావేడుకల్లో పాల్గోని రఘునందన్ పుష్పగుచ్చం అంజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ ఇంట్లో ఇల్లాలు బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందనే ఉద్దేశంతో ఎంతోమంది తల్లులు క్యాన్సర్ బారిన పడి ఇబ్బందులు పడుతున్న సమయంలో తన ఆసుపత్రిలో ఉచిత వైద్య సేవలంది ప్రాణాలను కాపాడిన ఘనత లక్మి నరసింహారావు దక్కించుకున్నారన్నారు. క్యాన్సర్ వ్యాది సోకిన మహిళను వ్మెదటి దశలోనే పరిక్షలు నిర్వహించి కనుగొన్నట్టయితే ఆ తల్లిని ప్రణాపాయం నుండి రక్షించుకోవచ్చనే అనే ఉద్దేశ్యంతో వందలాదిగా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరాలు ఏర్పాటు వ్యాది నిర్ధారాణ పరిక్షలు నిర్వహించారన్నారు. కరీంనగర్ జిల్లా దాదాపు 32 వేలకు పైగా ఆడబిడ్డలకు పూర్తి స్థాయిలో ఉచితంగా స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. దాంతో పాటు రొగులకు ఉచిత మందుల పంపిణీ చేసి వారి పాలిట చల్మెడ లక్ష్మీ నరసింహారావు ప్రాణదాతగా నిలిచాడన్నారు. అంతే కాకుండా జిల్లాలోని పేద ప్రజలు కంటి చూపుకు సంబంధించిన ఇబ్బందులతో బాధపడుతున్నారిని చేరదీసి దాదాపు 18 వేల మందికిపైగా ఉచిత మోతెబిందు క్యాటరాక్ట్ ఆపరేషన్ నిర్వహించారన్నారు. ఇంకా అనేక మంది పేద వారి పాలిట నేత్ర నయనానందమయ్యారన్నారు. అలాగే జిల్లాలో డెంగ్యూ వ్యాధిన బారిన పడిన ప్రజలు హైదరాబాదులోని ఖరీదైన హాస్పిటల్ లకు వెళ్లి రూపాయలు 80 వేల నుండి లక్ష వరకు ఖర్చు చేయులేరనే ఉద్దేశంతో, దాంతో పాటు పేషెంట్ తో పాటు వెళ్లిన బంధువులు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రుల కారిడార్లలో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలుకున్న ఆయన ఏకంగా తన మెజికల్ కళాశాలలో కరోనా పరిక్షల పరికరాలతో పాటు తీసుకొచ్చి కేవలం13 వేల రూపాయలకే వైద్యం అందించి లక్మినరసింహారావు ప్రాణ దాతగా నిలిచారని రఘునందన్ కొనియాడారు. ఇటీవల విజృంబించిన కోవిడ్ 19 తో అనేక మంది విలవిలలాడే తరుణంలో నేనున్నానంటూ ముందుకొచ్చి కరీంనగర్ జిల్లాలోనే మొట్టమొదటి కోవిడ్ సెంటర్ ను ప్రారంభించి ఆసుపత్రిలో 250 బెడ్స్ ను ప్రారంభించి అత్యవసర సేవలందించారన్నారు. అంతే కాదు బడుగు బలహీణ వర్గాల ప్రజలకు ఉచిత సేవలందించే అందుకు వేల మందికి ఉచిత వైద్యసేవా కార్డులను పంపిణి చేసి లక్మినరసిహారావు దన్వంతరి వారసుడిగా నిలిచారని రఘునందన్ రావు కొనియాడారు.

## రాజస్థాన్ రాష్ట్రంలోని మతోన్మాద ఉపాధ్యాయునికి వ్యతిరేకంగా నిరసన



ప్రజాపాలన కొడంగల్ ప్రతినిధి ఆగస్టు 17: కొడంగల్ అంబెద్కర్ చౌరస్తాలో. కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ సంగం ఆధ్వర్యంలో రాజస్థాన్ రాష్ట్రంలోని మతోన్మాద ఉపాధ్యాయునికి వ్యతిరేకంగా నిరసన తెలుపడం జరిగింది తాలూకా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు యు. రమేష్ బాబు మాట్లాడుతూ రాజస్థాన్ రాష్ట్రంలోని జోలార్ జిల్లా సురాన గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలోమతోన్మాద ఉపాధ్యాయుడు మూడో తరగతి చదువుతున్న 9 సంవత్సరాల బాలుడు ఇంద్ర మెగావాల్ అనే బాలుడు దాహమేసి స్కూల్లో ఉన్న కుండలో నుంచి నీళ్లు తీసుకొని తాగడం చూసినా ఉపాధ్యాయుడు నీవు తక్కువ జాతి వాడవు అంటరానివాడు అని చిన్న పిల్లవాడు అని చూడకుండా అమానుషంగా ఆ పిల్లోనిపై అతి కిరాతకంగా మానవత్వం మర్చిపోయి దాడి చేయడం ఎక్కడపడితే అక్కడ కొట్టడం ఆ దేబ్బలు తాడుకోలేక ఆ పిల్లగాడు అప్పుడే అపస్మారస్థితికి చేరుకోవడం వెంటనే ఆసుపత్రికి తరలించిన గత 25 రోజులు ప్రాణాలతో పోరాడి ఆగస్టు 14 తారీఖున తుది శ్వాస విలవడం జరిగింది 75 సంవత్సరాల వజ్రోత్సవాలు జరుపుకుంటున్న ఈ రోజుల్లో కూడా దళితులకు బీదవాళ్లకు ఇంకా నీళ్లు తాగే అర్హత కూడా లేకపోవడం ఎంత బాధాకరమని ఇంకా ఏ కాలంలో ఉన్నాము ఇంత ఘోర పరిస్థితిలో ఉన్నాము ఒకసారి ఆలోచించుకోవాలని ఇటువంటి మతోన్మాదులను వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కుల అసమాన తల పోరాట సమితి నాయకులు వెంకటయ్య కిష్టప్ప అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు చిన్నయ్య ఏసు చెన్నకేశవులు శివ శంకర్ కాశీనాథ్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## మీరిచ్చిన రక్తం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం ఔతుంది: జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి



మంచిర్యాల బ్యూరో, ఆగస్టు 17, ప్రజాపాలన :రక్తదానం చేయడం ద్వారా అత్యవసర పరిస్థితులలో ప్రాణాపాయస్థితిలో ఉన్న వారి ప్రాణాలు కాపాడిన వారవుతారని జిల్లా కలెక్టర్ భారతి హెూళ్ళికేరి అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవ మహెూత్సంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలలో బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్రావుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మీరు. ఇచ్చిన రక్తం తలసేమియా, సికిల్సెల్ వ్యాధిగ్రస్తుల ప్రాణాలను రక్షించుకొనేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రక్తదానం చేయడం ద్వారా మరింత ఆరోగ్యవంతుల వుతారని తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో గుడిపేట బెటాలియన్ పోలీసులు, మున్సిపల్ కార్మికులు, విద్యుత్ శాఖ సిబ్బంది, సింగరేణి కార్మికులు, ఆసుపత్రి సిబ్బంది, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేశారని, 75 యూనిట్ల రక్తాన్ని సేకరించడం జరిగిందని, కుల, మతాలకు అతీతంగా రక్తం అత్యవసరం ఉన్న వారికి అందించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. సుబ్బారాయుడు, మున్సిపల్ చైర్మన్ పెంట రాజయ్య. 13వ బెటాలియన్ డి.ఎస్.పి. రఘునాథ్ చౌహాన్, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ భాస్కర్రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నీతి అయోగ్ బృందం




బోనకల్, ఆగస్టు 17 ప్రజా పాలన ప్రతినిధి: పి ఐ పి ప్రోగ్రాం ఇంప్లిమెంటేషన్ ప్లాన్స్ పరిశీలనకై నీతి అయోగ్ కేంద్ర పరిశీలన బృందం బుధవారం బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బ్రాహ్మణపల్లి పల్లెదవాఖాన ను సందర్శించినారు. కేంద్ర బృందం నుండి మధుబద్రి, డాక్టర్ ప్రభు స్వామి జిల్లా కేంద్రం నుండి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సైదులు, ఎన్ హెచ్ ఎం సమన్వయకర్త నీలోహన హాజరైనారు. ముందుగా బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సందర్శించి అన్ని జాతీయ కార్యక్రమాలు పరిశీలన చేశారు. ముఖ్యంగా ఓపి సేవలు, ల్యాబ్ ఫార్మసీ, డెలివరీలు, గర్భిణీ స్త్రీల నమోదు సేవలు బాలింతల గృహ సందర్శన వారికి అందుతున్న సేవలు టిబి, లెప్రసి ,బీపీ ,మధుమోహ%శీ% వ్యాధిగ్రస్తులకు అందుతున్న సేవలు ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంల ద్వారా అందుతున్న సేవలు పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలపై వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. బ్రాహ్మణపల్లి పల్లె దవాఖాన డాక్టర్ గ్రీష్మ నుండి గ్రామంలో పల్లె దవాఖాన ద్వారా అందుతున్న సేవలు తెలుసుకొని వివరాలు సేకరించారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లి ఏఎన్ఎం ఎం శ్రీలక్ష్మి, వెంకటరమణ, ఆశా కార్యకర్తల నుండి వివరాలు సేకరించి రికార్డులు పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పి శ్రీనివాసరావు, స్టాఫ్ నర్స్ భవాని, ఫార్మసిస్ట్ రాదాలత, ఎల్ టి యాకూబ్, నాగరాజు, హెల్త్ సూపర్వైజర్ దానయ్య, టి స్వర్ణమాత, పి రాజ్యలక్ష్మి, డీఈవో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలు సహస్ర చండీయాగానికి తరలి రావాలి

### యాగానికి సకల ఏర్పాట్లు పూర్తి



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం, మండలం పరిధిలోని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి నిర్వహించ తలపెట్టిన సహస్ర చండీయాగం నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి . నేటి నుండి ఐదు రోజుల పాటు ఎమ్మెల్యే స్వగ్రామం ఎలిమినేడులో తన వ్యవసాయ క్షేత్రంలో ఈ యాగం నిర్వహించ చున్నారు . చండీయాగం నిర్వహణ ఏర్పాట్లను ఎమ్మెల్యే దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు . యాగశాల , అతిదుల వసతి , భక్తుల వసతి తదితర ఏర్పా ట్లు పూర్తి కావచ్చాయి. గత ఏడేండ్ల క్రితం ఇదే స్థలంలో శతచండీయాగం విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే , తిరిగి అదే స్థలంలో సహస్రచండీయాగం నిర్వహించనున్నారు . ఎమ్మెల్యే తనయుడు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి యాగం ఏర్పాట్లను పర్యవేక్షించడంతోపాటు , యాగానికి రామన్న అతిదులకు , భక్తులకు తగిన వసతులు కల్పించే పనులను పురమాయిస్తున్నారు. సహస్ర చండీయాగానికి సిఎం కెసిఆర్ , మంత్రులు , శాసనసభ్యులు , పార్లమెంటు సభ్యులు , శాసన మండలి సభ్యులను , స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను , మహిళాసంఘాల సభ్యులను ఎమ్మెల్యే స్వయంగా ఆహ్వానించారు. యాగంలో ప్రతిరోజు ఉదయంనుండి హెూమం నిర్వహించి , సాయంత్రం దేవతామూర్తుల కృణోత్సవాలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని ప్రముఖ దేవాలయాల నుండి 40 మంది ఋత్విక్కులు ఈ యాగంలోపాల్గొననున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు . నియోజకవర్గ ప్రజలు , మహిళలు, భక్తులు , అధికారులు, యువతరం యాగంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగాలరని ఎమ్మెల్యే ఆకాంక్షించారు . మంత్రులు , విఐపిలు పాల్గొనడడంతో ఎసిపి టీ మామహేశ్వర్ రావు , సి ఐ సైదులు , ట్రాఫిక్ సి ఐ మహేష్ తదితరులు పార్కింగ్ , ఏర్పాట్లను పరిశీలించారు. ఎంపీపీ కృపేష్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్తు వెంకటరమణారెడ్డి , మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్, సర్పంచ్ అశోక్ వర్ధన్ రెడ్డి, వైస్ ఎంపిపి మంచిరెడ్డి పుతాప్ రెడ్డి, మంచిరెడ్డి రాజేందర్ రెడ్డి , కౌన్సిలర్లు ముత్యాల లక్ష్మీ ప్రపన్న , భర్తాకి జగన్ , భరతకుమార్ , టిఆర్ఎస్ నాయకులు ముత్యాల చిన్న , యాచారం రవిందర్, మల్లేశ్ యాదవ్, జెర్కొని రాజు, కె.వి రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు .

## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు17 (ప్రజాపాలన, ప్రతినిధి) : రక్తదానం చేసి ప్రాణ దాతలు గా నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ఆత్రం సక్కు తో కలిసి ప్రారంభించారు. రక్తదాతల వివరాలు అడిగి తెలుసుకుని వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్తదానం చేసి మరొకరి ప్రాణాన్ని కాపాడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, జిల్లాలోని యువతీ యువకులు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని సూచించారు. ఈనెల 8 నుండి 22 వరకు జరిగే వజ్రోత్సవాల సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఈ రోజు మొత్తం 110 మంది పెద్ద ఎత్తున యువకులు హాజరై రక్తదానం చేశారని వారిని అభినందించారు. అనంతరం కలెక్టర్ ఆయన సతీమణి కూడా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రభాకర్ రెడ్డి, సూపరిండెంట్ స్వామి, జెడ్పిటిసి నాగేశ్వరరావు, డాక్టర్లు నాగమణి, సత్యనారాయణ, మహేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడలకు ఎంపికైన మాటూరు విద్యార్థులు



మధిర ఆగస్టు 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడుస్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా మధిర టీవీయం ఉన్నత పాఠశాలలో జరిగినటువంటి ఫ్రీడమ్ కప్ జోనల్ ఖో ఖో పోటీలలో విశేష ప్రతిభ కనబరిచిన కందుల సిద్ధార్థ ఎరగర్ల భవ్యశ్రీ లు జిల్లా పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ దీవి సాయికృష్ణమాచార్యులు తెలిపారు. విద్యార్థులను జిల్లా పోటీలకు ఎంపిక అయ్యేలా తీర్చిదిద్దిన పిఈటీరమాదేవిని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీ మేడిశెట్టి రామకృష్ణారావు గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించడం జరిగింది.

## ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవడం హర్షణీయం: ఫీల్డ్ అసిస్టెంట్ ఎం బాలరాజ్



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి: ఉపాధిహామీ పతకంలో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి వీధుల్లో కి తీసుకోవడం చాలా గర్వకారణమని పోల్కంపల్లి ఎంపీటీసీ చెరుకూరి మంగ రవీందర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న సాహసోపేత నిర్ణయం వల్ల మళ్ళీ విధుల్లోకి తీసుకున్న పోల్కంపల్లి ఫీల్డ్ అసిస్టెంట్ బాల రాజ్ కు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ మంగ రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంబరాలు జరుగుతున్నాయన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు మొన్నటి వరకు పనులు లేక పస్తులుండే సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా గొప్పదన్నారు. వారి కుటుంబాలను కాపాడిన మహానుభావుడు కేసీఆర్ అన్నారు. టి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వమన్నారు. కార్మిక,కర్షకులకు, వ్యవసాయ కూలీలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం చేసిన మేలు ఫీల్డ్ అసిస్టెంట్లు మరువొద్దని తెలిపారు.

## రైళ్లలో జర్నలిస్టులకు వందశాతం రాయితి కల్పించండి

### ఎంపీ అర్వింద్ ను కోరిన జగిత్యాల జర్నలిస్టులు



జగిత్యాల, ఆగస్టు 17 (ప్రజాపాలన ప్రతినిధి): రైళ్లలో అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులు ప్రయాణించే సమయంలో వందశాతం రాయితీ కల్పించాలని ఎంపీ అర్వింద్ ను టియుడబ్లుజే (ఐజేయు) జర్నలిస్టులు కోరారు. బుధవారం విఆర్ఏ లకు సంఘీభావం తెలిపేందుకు వచ్చిన ఎంపీ అర్వింద్ ను జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, ప్రదీప్ తో కూడిన జర్నలిస్టులు కలిసి వినతిపత్రం అందజేశారు. గతంలో రైళ్లలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించే అక్రిడేటేడ్ జర్నలిస్టులకు యాభై శాతంతో రైళ్లలో ప్రయాణించే సౌకర్యం ఉండేది అన్నారు. కరోన నేపథ్యంలో రైళు రద్దు కావడంతో ఈ సదుపాయాన్ని రైల్వేశాఖ రద్దు చేసిందని ఇటీవలె తిరిగి పునరుద్ధరించిందన్నారు. అయితే జర్నలిస్టుల ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని రైళ్లలో జర్నలిస్టులకు వంద శాతం రాయితీ సౌకర్యం కల్పించేలా కేంద్ర ప్రభుతం దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీ అర్వింద్ ను జర్నలిస్టులు కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు ఉన్నారు.

## అవయవదానానికి జిల్లా కలెక్టర్ దంపతుల అంగీకారం



ఆసిఫాబాద్ జిల్లా ఆగస్టు 17 (ప్రజాపాలన, ప్రతినిది) : స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చిన కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులు తమ అవయవదానాన్ని అంగీకరిస్తూ పత్రాన్ని జిల్లా వైద్యాధికారికి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అవయవదానం చేయడం వల్ల పునర్జన్మ లభిస్తుందన్నారు. మరొకరికి జీవితం లభించే అవకాశం ఉంటుందన్నారు. అంగీకరించిన కలెక్టర్ రాహుల్ రాజ్,ఆయన సతీమణి శ్రీజను పలువురు అభినందించారు.

## ప్రభుత్వాసుపత్రి రక్తదాన శిబిరంలో 75 మంది దాతలు పాల్గొనడం సంతోషం: డిప్యూటీ డిఎంహేచ్ఓ నాగజ్యోతి



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి :: నియోజవర్గ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆజాధిక అమృత మహోత్సవ్ 75 సంవత్సరాల స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బుధవారం రక్త శిబిరాన్ని ఎంపీపీ కృపెష్ ప్రారంభించారు . ఈ సందర్భంగా డిప్యూటీ డిఎంహెచ్వో నాగజ్యోతి మాట్లాడుతూ ఈ



రక్తదాన శిబిరంలో అనేకమంది గురునానక్ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు యువకులు పాల్గొన్నారని, మొత్తంగా 75 మంది రక్తదానం చేయడం సంతోషంగా ఉందని, రక్తదానం చేయడం ఒక ప్రాణాన్ని కాపాడమని,ఇంకా అనేకమార్లు రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యంగా ఉండొచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, స్థానిక మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, ఎంపీటీసీలు మండల ప్రాదేశిక చర్ల పటేల్ కూడా సర్పంచ్ గీతా రామ్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ కంబాలపల్లి భరత్ కుమార్, అభివృద్ధి అధికారులు, మండల పీహెచ్ సి వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# సార్ వచ్చారు... వికారాబాద్ ప్రాంతాన్ని వంచించారు

**సిఎం కేసిఆర్ ఎక్కడికెళితే అక్కడ నిధుల వరద**

**ఒక్క రూపాయి హామీ ఇవ్వని సిఎం కేసీఆర్**

**స్వీయ టిఆర్ఎస్ పార్టీ నాయకులకు మిగిలిన మనోవేదన**

**బిజెపిని ఆకాశానికెత్తిన సిఎం**

**మీడియా సమావేశంలో ఘాటుగా స్పందించిన మాజీ మంత్రి ప్రసాద్ కుమార్**



వికారాబాద్ బ్యూరో 17 ఆగస్టు ప్రజా పాలన.: సీఎం సార్ వస్తున్నారంటే నిధుల వరద పారుతుందని గంపెడాశతో ప్రజలు ఉంటారని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. కానీ మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన సీఎం కేసీఆర్ ఒక్క రూపాయి హామీ కూడా ఇవ్వలేదని విమర్శించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి స్వగృహంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అర్థ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్ వస్తారొస్తారని కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూసిన వారందరికీ నిరాశే మిగిల్చాడని దెప్పిపొడిచారు. సీఎం సమావేశానికి లక్ష మంది జనాన్ని తరలిస్తామని బీరాలు పలికిన వారందరు బేజారయ్యారన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు సంబంధించి ప్రధాని నరేంద్ర మోడీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. సీఎం కేసీఆరే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పెద్ద ఆటంకిగా మారాడని విమర్శించారు. సీఎం మోడీతో విభేదాలు ఉంటే ప్రధాని పగడితో సీఎం టోపీతో వచ్చి తేల్చుకోవాలని హితవుపలికారు. ఆర్ అండ్ బి పంచాయతీ రోడ్లన్నీ అద్దంలో చేస్తారని వికారాబాద్ ప్రజలు ఎదురు చూశారని స్పష్టం చేశారు. సీఎం కేసీఆర్ ముఖంలో చురుకుదనం లోపించి చావు కళ కొట్టొచ్చినట్టుగా కనబడిందని తెలిపారు. రాబోవు రోజుల్లో వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ మనుగడ కోల్పోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. స్థానిక నాయకులు ప్రజా సంఘాలు విద్యాసంఘాలు వ్యాపార సంఘాలు పోరాడితేనే వికారాబాద్ జిల్లా ఏర్పడిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేస్తే రోడ్ల నిర్మాణం త్వరగా జరుగుతాయని స్పష్టం చేశారు. వికారాబాద్ ప్రాంతం అభివృద్ధి గురించి సీఎం మాట్లాడకుండా భారతీయ జనతా పార్టీని మాటిమాటికి గుర్తు చేయడం వెన్నులో వణుకు పుట్టినట్లుందని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు రత్నారెడ్డి మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ పిఎసిఎస్ మాజీ చైర్మన్ కిషన్ నాయక్ పెండ్యాల అనంతయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సతీష్ రెడ్డి జొన్నల రవిశంకర్ కొత్తగడి కృష్ణారెడ్డి ప్రశాంత్ గౌడ్ దుద్యాల లక్ష్మణ్ ముదిరాజ్ ఎర్రవల్లి జాఫర్ చామల రఘుపతి రెడ్డి చాపల శ్రీనివాస్ ముదిరాజ్ నవీన్ అహ్మద్ ఖాన్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిలో అగ్రగామిగా తెలంగాణ రాష్ట్రం

**జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**



మధిర రూరల్ ఆగస్టు 17 ప్రజాపాలన ప్రతినిధి అభివృద్ధిలోతెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఆత్కూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన నూతన పెన్షన్ కార్డులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి అధ్యక్షులు జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 57 సంవత్సరాలకే సామాజిక పెన్షన్లు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వలన పేదలకు లబ్ధి చేకూరిందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం పల్లె ప్రగతి కార్యక్రమం చేపట్టి గ్రామాల్లో ఉన్న సమస్యలను, గుర్తించి,అవి పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా వచ్చిన నిధులతో మధిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటికే కోట్లాది రూపాయలతో మధిర నియోజకవర్గంలో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని ఆయన పేర్కొన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన రైతుబంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్లు దళిత బంధు లాంటి అనేక పథకాలు ఇతర రాష్ట్రాల్లో సైతం అమలు చేస్తున్నారంటే అది ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్పతనం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. అదేవిధంగా ఉద్యోగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మధిర నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయటమే కేసీఆర్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి ఫలాలు రాజకీయాలకతీతంగా అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ చిత్తారి నాగేశ్వరావు ఎంపీపీ మెండెం లలిత రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు చావా వేణు టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు అబ్బూరి రామన్ తదితరులు పాల్గొన్నారు.

# పోచమ్మ అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట

**ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి**



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి :దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని , ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్టకు హాజరైన ఎమ్మెల్యే. ప్రతిష్ట కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ పాలకవర్గం, దాతల సహకారంతో సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో రెండు పోచమ్మ అమ్మవార్ల ఆలయాలను నిర్మించి, ఒక్కొక్క ఆలయానికి పదకొండేసి లక్షలు వెచ్చించి మొత్తం 22 లక్షలతో దేవాలయల నిర్మాణాలను పూర్తి చేసి యజ్ఞం ప్రత్యేక పూజలు విగ్రహాల ప్రతిష్ట చేసినందుకుగాను రామ్ రెడ్డిని, పాలకవర్గాన్ని, సహకరించిన గ్రామ ప్రజలను అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆలయాలకు మహర్దశ వచ్చిందని, సనాతన హిందూ ధర్మరక్ష పరిరక్షణ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ విశేష కృషి చేస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాల అభివృద్ధి కోసం, పునర్నిర్మాణం కోసం టీఆర్ఎస్ సర్కారు కృషి చేస్తోందని అన్నారు. రాష్ట్రంలోని 4,805 ఆలయాల ధూప, దీప, నైవేధ్యాల కోసం ప్రభుత్వం ప్రతి దేవాలయానికి రూ.6వేలు చొప్పున గౌరవ వేతనం చెల్లించి ఆదుకుంటున్నదని అన్నారు. దీనిలో రూ.2వేలు నిత్య పూజల కోసం, రూ.4 వేలు అర్చకుల కోసం ప్రభుత్వం కేటాయిస్తోందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఆలయాలకు పునర్వైభవం వచ్చిందన్నారు. తొలుత 3వేల దేవాలయాలకు ధూప,దీప, నైవేధ్యాల కోసం నిధులను కేటాయించిన ప్రభుత్వం క్రమంగా జీవో నెంబర్ 248 ద్వారా 2017, నవంబర్8 నుంచి 4,805 దేవాలయాలకు వర్తింపజేసిందన్నారు. ఈ పథకం ద్వారా దేవాలయాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా రూ.25 కోట్లు కేటాయిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కృపేష్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణ రెడ్డి, లారీ ఓనర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బూడిద నందారెడ్డి, చిలుకల బుగ్గరాములు, జెర్కొని రాజు సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు, ఉప్పరగూడ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి,ఉప సర్పంచ్ బూడిద నరసింహ్మారెడ్డి, ఎం శ్రీనివాస్, పి జగన్ మోహన్ రెడ్డి, పి జితేందర్ రెడ్డి, బి పద్మ, పి లలిత, బి. శ్రీ వేణి, ఎన్ శశిరేఖ, ఎం అనిత, ఎన్ మహేందర్,పి. సురేందర్ రెడ్డి, ఎం. గోపాల్, బి మమత తదితర గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



మధిర ఆగస్టు 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలోని బుధవారం నాడు క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత తహసిల్దార్ రాంబాబు కమిషనర్ అంబటి రమాదేవి ఎంపీడీవో కుడుముల విజయ భాస్కర్ రెడ్డి మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక టీవీఎం పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్న జోనల్ క్రీడలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు ఐక్యమత్యాన్ని పెంపొందిస్తాయని, శరీర దృఢత్వానికి దోహదపడతాయని వారు అన్నారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని వారు కోరారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు సామాజిక సేవా కార్యక్రమాల్లో ముందు ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మధిర ఎర్రుపాలెం బోనకల్ వైరా మండలాలకు చెందిన పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## కెవి రమేష్ రాజు పెళ్లిరోజు సందర్భంగా మాతా పితరుల సేవాసదనంలో అన్నదాన కార్యక్రమం



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి : బ్లడ్ డొనేషన్ క్యాంప్స్ లయన్ కె వి రమేష్ రాజు వివాహ వార్షికోత్సవ సందర్భంగా ఇబ్రహీంపట్నం మాతా పితరుల సేవాసదనం ఉచిత వృద్ధాశ్రమములో నిరాదారులు,నిరాశ్రయులైన వృద్ధులకు కెవి . రమేష్ రాజు వివాహ వార్షికోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం, కిరాణా సామాగ్రి మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కెవి రమేష్ రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులను దైవంగా భావించడం మన భారతీయ సంస్కృతి నేడు సంపాదనే ధ్యేయంగా తన సంసారమే లోకమై , వృద్ధులైన తల్లిదండ్రులను వీధిపాలు చేస్తున్న నేటి సమాజం ప్రేమ, ఆప్యాయత, జాలి, కరుణకు బదులు స్వార్థం, వంచన, పగ, ప్రతీకారం మనిషి జీవితాన్ని కబలిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు



చెప్పించిన తల్లిదండ్రుల పోషణ భారంగా భావిస్తున్న తరుణంలో వయోవృద్ధులైన తల్లిదండ్రులను వదులుకోవడానికి వెనుకాడడం లేదంటే ఇది ఎంతటి దురదృష్టకరమో అర్థమవుతుందని అన్నారు . దానం చేసే చేతుల కన్నా ఆత్మీయతతో స్పృశించే చేతులు మిన్న అనిఅన్నారు . ఎవరి హృదయం దయాపూరితమో ఎవరి పలుకులు సత్యభూతాలో ఎవరి దేహం పరహితైక ప్రయోజనమో అట్టివారిని కలి ఏమి చేయజాలదని తెలిపారు. మా వివాహ వార్షికోత్సవ సందర్భంగా మాతా పితరుల సేవా సదనంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి వారి ఆశీస్సులు తీసుకోవడంలో ఉన్న సంతోషం మరి ఎక్కడ వెతికిన దొరకలేదని సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ మహేష్ గౌడ్ , లయన్ అశోక్ కుమార్ , లయన్ పసునూరి వినోద్ , తెరాస ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి మడుపు వేణుగోపాలరావు , ఆశ్రమమునందలి వృద్ధులు , కెవి రమేష్ రాజ్ కుటుంబ సభ్యులు , తదితరులు పాల్గొన్నారు .


ప్రజాపాలన


జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

**బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు**

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్య.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9000178307 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| గొడ్లబాబూరావు | - | తల్లాడ | - | 9848236015 |

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..

## అనుబంధాల వెతుకులాట



**బిఎస్. రాములు**
**సామాజిక వేత్త**
**బిసి కమీషన్ మాజీ ఛైర్మన్**

***కాచం గంగాశంకర్:***

బాల్య మిత్రుడు చిన్ననాటి క్లాస్‌మేట్ కాచం గంగాశంకర్ ఇంటికి వెళ్లాను. లడ్డూ ఖాజా హొటల్ సమీపంలోని సందిలో ఉంటుంది. లడ్డూ ఖాజా ఇంటి నుంచి క్లాక్ టవర్‌కు వెళ్లే దారిలో ఎడమపక్క సందిలో ఉంటుంది. నేను చిన్నప్పుడు ప్రైమరీ స్కూల్లో చదువుతున్నప్పుడు మా ఇంటి నుంచి స్కూలుకు, స్కూలునుంచి మా ఇంటికి నడిచేటప్పుడు మధ్యాహ్నం ఇంటికి వెళ్లేటప్పుడు అప్పుడప్పుడు చక్కర్ వచ్చి రోడ్డుపై పడిపోయేవాడిని. గంగాశంకర్, వాళ్ళ నాన్న కలిసి లేపి ఇంటికి తీసుకుపోయి నీళ్లు తాపించి కాసేపు కూర్చోబెట్టుకొని, కొన్ని అటుకులు తినిపించేవారు. గంగాశంకర్‌తో ఆ విషయం జ్ఞాపకం చేశాను. ఇంకా యాదికుందా అంటూ నవ్వాడు.

ఎక్కడ టీచర్‌గా పని చేస్తున్నాడో చెప్పాడు.

* * *

***ఆవారి శంకరయ్య:***

పురాణిపేటలోని గాంధీ బొమ్మ పక్కనే గల క్లాస్‌మేట్ ఆవారి శంకరయ్యను కలిశాను. ఆయన నాకన్నా ముందే జగిత్యాల డిగ్రీ కాలేజీలో ఉద్యోగానికి ఎక్కాడు. శంకరయ్య, రమాకాంత్, లక్ష్మీకాంతం, గంగాధర్, నేను పన్నెండో తరగతిలో కలిసి తిరిగిన గ్రూపు ఫోటో వారింట్లో కనబడి చాలా సంతోషం వేసింది. ఆనాటి విషయాలు జ్ఞాపకం చేశాను. ఎవరెవరు ఎక్కడెక్కడ పనిచేస్తున్నారో శంకరయ్య, మరికొన్ని వివరాలు అందించాడు. గంగాధర్ అంజుమన్ కో-ఆపరేటివ్ బ్యాంకులో లోన్లు ఇచ్చే సెక్షన్‌లో పని చేస్తున్నాడు అని చెప్పాడు. లక్ష్మీకాంతంను ధర్మపురిలో రెగ్యులర్‌గా కలిసేవాళ్లం అని చెప్పాను. ఆవారి శంకరయ్య మా క్లాస్‌మేట్స్ ఎక్కడెక్కడ ఏం పని చేస్తున్నారో చాలా వివరాలు చెప్తూ వచ్చాడు.

"కె. ప్రభాకర్‌రావు కామారెడ్డిలో కామర్స్ లెక్చరర్‌గా ఉద్యోగం చేస్తున్నడు. కామర్స్‌లో మన బ్యాచ్‌లో మీరిద్దరే ఫస్ట్‌క్లాస్ వచ్చింద్రు. నీకే మార్కులు ఎక్కువ వచ్చినయి. నీవేమో డిగ్రీ చేయకపోతివి. ఆయన ఎంకామ్ చేసి లెక్చరర్ అయిండు చూడు. నువ్వు కంటిన్యూగా చదివితే లెక్చరర్‌వు అవుతుంటివి కదా!" అన్నాడు శంకరయ్య.

"ఆయనకేంది? చదివించేటోల్లు ఉన్నరు. నాకు మా నాన్న లేడు, మా అన్న లేడు, కరీంనగర్ పద్మశాలి హాస్టల్లో సీటు ఇస్తరేమోనని నేను, రాజనర్సయ్య కలిసి సైకిల్లమీద తిరిగి తిరిగి యాష్టకు వచ్చింది. జగిత్యాలలోనే డిగ్రీ చేసేది ఉండే. పోస్టాఫీసులో ఉద్యోగం వస్తదని అనుకుంటి!" అని గతాన్ని తలపోసుకున్నాము.

### గ్రామాల పర్యటనలు - కొత్త అనుభవాలు

వేసవి సెలవులు ముగిశాయి. 1976 జూన్ మొదటి వారంలోనే వర్షాలు మొదలయ్యాయి. అన్ని సర్దుకొని శ్యామల, నేను, పాణి కలిసి తిరిగి ఎలుగందులకు ప్రయాణమయ్యాము. ఒకరోజు ముందుగానే ఎలుగందుల చేరుకున్నాము. ఒక్కరొక్కరుగా హాస్టల్ సిబ్బంది ఎలుగందుల చేరుకున్నారు. వేసవి సెలవుల్లో పొక్కిలి పొక్కిలి అయిన హాస్టల్‌ను ఆ రోజంతా శుభ్రం చేశారు. మట్టితో అలికారు. మరుసటిరోజు ఉదయం పాఠశాలలు తెరిచారు. మధ్యాహ్ననికల్లా లోకల్ విద్యార్థులు భోజనానికి వచ్చారు. పొరుగూరుల నుండి పిల్లలు కొందరే వచ్చారు. అలా తిరిగి ఉద్యోగ జీవితం మొదలైంది. వర్షాకాలంలో జిల్లా సంక్షేమ అధికారినుండి కొన్ని ఆదేశాలు వచ్చాయి. 20 సూత్రాల పథకంలో భాగంగా తీసుకున్న కార్యక్రమాలు గురించి ఏవో పేర్కొంటూ హాస్టల్లో వంద వరకు సీట్లను నింపాలని ఆదేశాలు అందాయి. 23 మంది ఉన్న హాస్టల్లో ఏడెనిమిదిమంది లోకల్. 75 మంది కొత్తవాళ్ళను చేర్పించడం మాటలు కాదు. ఒక ఉద్యమంగా, ఉత్సాహంగా, పట్టుదలతో కదిలాను. హాస్టల్ వాచ్‌మెన్‌ను వెంట తీసుకొని సైకిల్లమీద ఎలుగందుల చుట్టూతా గల పల్లెలు పర్యటించాను.

***ఎమర్జెన్సీలో గ్రామాల పర్యటనలు***

ఎమర్జెన్సీ నిర్బంధాల కాలం. 1975 జూన్ 25వ తేదీన ఆనాటి ప్రధాని ఇందిరా గాంధీ దేశంలో ఎమర్జెన్సీ విధించి లక్షలాది మందిని అరెస్టు చేస్తూ మరోవైపు 20 సూత్రాల పథకాన్ని ప్రకటించారు. 20 సూత్రాల పథకంలో భాగంగా సాంఘిక సంక్షేమ శాఖలో హాస్టళ్ళలో సీట్లు పెంచారు. నేను పనిచేస్తున్న ఎలుగందుల హాస్టల్‌లో 25 సీట్లు మాత్రమే ఉండేవి. 100 దాకా పెంచుకోవచ్చు అని చెప్పారు. ఎలుగందుల నుండి సైకిల్‌పై బయల్దేరి నేను పలు గ్రామాలు పర్యటించాను.

**(మిగతాభాగం రేపటి సంచికలో..)**

# అన్ని దానాల్లోకెల్లా రక్త దానం మిన్న

**రక్తదాతలు ప్రాణదాతలతో సమానం**

**జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కనుమల్ల విజయ**



కరీంనగర్ అగస్టు 17. ప్రజాపాలన ప్రతినిధి : అన్ని దానాల్లోకెల్లా రక్తదానం మిన్న అని,ఆపత్కాళ సమయంలో రక్తం అవసరమయ్యే వారి కొరకు రక్తాన్ని అందించే వారు ప్రాణ దాతలతో సమానమని జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ అన్నారు. స్వతంత్ర భారతదేశంలో భాగంగా బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో సేవ్ ది లైఫ్ ఫౌండేషన్, రెడ్ క్రాస్ సొసైటీ ఆద్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ అర్.వి. కర్ణన్, నగర పోలీస్ కమీషనర్ సత్యనారాయణలతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆమే మాట్లాడుతు దేశానికి స్వతంత్రం సిద్ధించి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలను అగస్టు 8వ తేది నుండి 22వ తేది వరకు ప్రతిరోజు ఒక ప్రత్యేక కార్యక్రమం రూపంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రదాన ఆసుపత్రిలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందుబాటులో లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతీ ఒక్కరు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ జవేరీయా, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రత్న మాల,ఆర్ ఎమ్ ఓ డాక్టర్ జ్యోతి, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ త్రియంబకేశ్వరరావు,ఆసుపత్రి డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వీఆర్ఏ లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం: సీఐటీయూ నాయకుల డిమాండ్




ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి. అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించిన విధంగా వీఆర్ఏలకు పేస్కేల్, వారి వారసులకు ఉద్యోగాలు, అర్హత కలిగిన వారికి ప్రమోషన్లు కల్పిస్తామని ప్రకటించి రెండు సంవత్సరాలుగా జీవోలు విడుదల చేయకుండా, వీఆర్ఏలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయడాన్ని నిరసిస్తూ ఈరోజు తుర్కయంజాల్ మున్సిపల్ కేంద్రంలో డివిజన్ పరిధిలో ఉన్న వీఆర్ఏలంతా నాగార్జునసాగర్ హైవే రోడ్డుపై పెద్ద ఎత్తున ప్రదర్శన నిర్వహించి నిరసన తెలిపి అనంతరం ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి కిషన్ జిల్లా, నాయకులు ఈ నరసింహ మాట్లాడుతూ వీఆర్ఏలు తరతరాల నుండి ప్రభుత్వానికి ప్రజలకు సేవ చేస్తున్నారని వీరంతా ఎస్సీ ఎస్టీ బీసీ మరియు ఇతర సామాజికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారని వీరికి ఇస్తున్న నెలవారి వేతనం రూ.10,500/ల జీతంతో బ్రతకడం ఇబ్బంది అవుతుందని వీఆర్ఏలు తలెత్తుకొని బ్రతికేటట్లు పే స్కేల్ ఇస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు గొప్పగా చెప్పారని వీరి కోసం 250 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి భారమైన వీఆర్ఏలకు చెల్లించడం పెద్ద భారమేమి కాదని వారంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు కనుక వారిని అన్ని విధాల ఆదుకోవాలని అసెంబ్లీలో ముఖ్యమంత్రి గారు ప్రకటించారని అన్నారు కానీ రెండు సంవత్సరాలు గడిచినప్పటికిని ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి వీఆర్ఏల సమస్యలను గుర్తించి వెంటనే చర్చలకు పిలిచి వారు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం నాయకులు ప్రసాద్, భాస్కర్, శ్రీను, జంగయ్య, నాగరాజు, నవీన్, శ్రీకాంత్ రెడ్డి,కరుణాకర్,మల్లిఖార్జున్,సరిత,మాధవి,రాధ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను పెంచాలి



మంచిర్యాల టౌన్, ఆగష్టు 17, ప్రజాపాలన : స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను పెంచలాని కోరుతూ బుధవారం రోజున మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో బిసి సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మౌనదీక్ష నిర్వహించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ రాష్ట్రజనాభాలో 56 శాతం బిసి జనాభా ఉంటే స్థానిక సంస్థలలో బిసి రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం కేవలం 24 శాతం మాత్రమే అమలు చేయడం అంటే బిసి ల పై వివక్షత కొనసాగుతుందని అన్నారు. 24 శాతం రిజర్వేషన్ల కు చట్టభద్యత లేకపోవడం, ఈ ప్రభుత్వానికి బిసిల పై ఎంత ప్రేమ ఉందొ అర్ధమౌతుంది. రాష్ట్రంలో గత 40 సంవత్సరాలుగా బి సి వాటా కవాలని, ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో, గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్లు 34 శాతంగా ఉంటే తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంలో రెండవసారి అధికారంలోకి వచ్చిన తెరాస ప్రభుత్వం రాత్రకి రాత్రే ప్రత్యక ఆర్డినేన్స్ తీసుకొచ్చి 10 శాతం రిజర్వేషన్లు తగ్గించడం అంటే బిసిలను, కనీసం సర్పంచ్, ఎం పి టి సి, జడ్పీటీసీ లు గా కూడ ప్రభుత్వం చూడలేకపోతుంది అన్న విషయం బిసి సమాజం గమనించలని అన్నారు. ఇప్పటికైనా స్థానిక సంస్థల బిసి రిజర్వేషన్ల ను 56 శాతం పెంచి వాటిని ఎ బి సి డి గ్రూపులు గా వర్గీకరించి చట్టభద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిసి లను ఏకం చేసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమం లో బిసి సంఘాల ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ గుమ్ముల శ్రీనివాస్, కో కన్వీనర్ సంగం లక్ష్మణ్, నాయకులు దూలం రాజేందర్, నేన్నెల నర్సయ్య, ఇన్నారం కిరణ్, ఆరెందుల రాజేశం, కూనరాపు చెందు, గుమ్ముల లింగయ్య, రాసామల్లా కుమార్, ధర్మాజీ మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహింస్తం: సిఐటియు డిమాండ్



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ17 ప్రజాపాలన ప్రతినిధి :తట్టి అన్నారం సర్వే నెంబర్ 127/2,127/3లో అక్రమ నిర్మాణాలు కూల్చివే చేసేంతవరకు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు వంట పెట్టుకొని ధర్నా చేస్తూ కూలగొట్టే వరకు ఇక్కడి నుండి నుంచి కదిలేదనీ గ్రామ ప్రజలందరూ కూర్చున్నారు. తట్టి అన్నారం గ్రామంలో సర్వే నెంబర్ 127/2,127/3లో మున్సిపాలిటీ నుండి ఎటువంటి పర్మిషన్ లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని గత సంవత్సర కాలంగా ధర్నాలు చేసి కమిషనర్ కి దరఖాస్తు ఇచ్చినప్పటికీ, స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపాలిటీ అధికారులు కుమ్మక్కై అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఈరోజు మున్సిపాలిటీ కార్యాలయం ముందు, వంట వర్క్ బిట్ ధర్నా చేసిన, మున్సిపాలిటీ కమిషనర్ నిర్లక్ష్యంగా చట్ట ప్రకారంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. పునాది వేయక ముందు నుండి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోకుండా నిర్మాణం జరిగిన తర్వాత చట్టమని అడ్డుపెట్టుకొని నిర్మాణదారులకు సహకరిస్తున్నారు నిర్మాణదారులకు సహకరిస్తున్నారు. ఈరోజు చేసిన ధర్నాలు సిపిఎం మండల కార్యదర్శి ఈ నరసింహ. బీఎస్పీ జిల్లా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ నల్ల ప్రభాకర్, మాట్లాడుతూ. అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న మున్సిపల్ అధికారుల పైన చర్యలు తీసుకోవాలని లేని ఎడల కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క రవికుమార్ ,మునీందర్ రెడ్డి. సర్వయ్య, సౌజన్య, భాగ్యమ్మ, పద్మమ్మ, మల్లయ్య సుధాకర్ గ్రామ ప్రజలందరూ పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**చెక్కు అందజేసిన పల్లపు విగ్నేష్**



ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి :సీఎం సహాయ నిధి పేదలకు వరం అని సిపిఎం గ్రామ కార్యదర్శి కార్యదర్శి పల్లపు విగ్నేష్ అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల్ కప్ప పహాడ్ గ్రామానికి చెందిన జంగిలి.అనిత కు గత సంవత్సరం అనారోగ్యంతో హాస్పిటల్ లో జాయిన్ కావడం జరిగింది అందుకుగాను ఎమ్మెల్సీ నర్సిరెడ్డి సహాయ సహకారాలతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూర్కైన రూ. 21000వేల రూపాయల చెక్కును వారు అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం గ్రామ కార్యదర్శి పల్లపు విగ్నేష్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్ర స్థాయిలో పేదలకు అందుతుండటం సంతోషంగా ఉందన్నారు. ఎమ్మెల్సీ అలుగుపెల్లి నర్సిరెడ్డి సహకారంతో నియోజకవర్గ పరిధిలో ఇప్పటికే అనేక మందికి సీఎం సహాయ నిధి నుంచి లబ్ధి చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శులు జంగిలి. దాసు,చాతాళ్ళ. సురేష్, నాయకులు జగన్, జంగిలి. నరసింహ జంగిలి యాదయ్య జంగిలి.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే






ఇబ్రహీంపట్నం ఆగస్టు తేదీ 17ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం లోని తులేకలాన్ (పెద్దతుండ్ల) గ్రామ పరిధి నుండి మంచాల మండలంలోని ఆగపల్లి గ్రామ పరిధి వరకు 3కోట్ల 9లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న డబుల్ రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అదేవిధంగా ప్రస్తుతం ఉన్న రోడ్లను డబల్ రోడ్డుగా మార్చి రవాణా, సౌకర్యాన్ని మెరుగుపరచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి. మండల అధ్యక్షుడు ఎంపీపీ కృపేష్, తులేకలాన్ సర్పంచ్ చిలుకల యాదగిరి, ఎంపీటీసీ నాగటి నాగమణి భాస్కర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కంబాలపల్లి భరత్, యాచారం రవీందర్, టిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు జెర్కోని రాజు, కారోబర్ బోడ యాదయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనిధి విద్యార్థులకు ఫ్రీడంకప్ లో జిల్లా స్థాయి కి ఎంపిక



మధిర ఆగస్టు 17 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం నాడు శ్రీనిధి కళాశాల విద్యార్థులకు ఫ్రీడం కప్ లో భాగంగా జిల్లా స్థాయి ఎంపిక75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా స్థానిక మధిర టి టీవీఎం పాఠశాలలో నిర్వహించిన వివిధ రకాల క్రీడల్లో జోనల్ లెవెల్ కి సెలెక్ట్ అయిన 10 మంది శ్రీనిధి విద్యార్థులు అలాగే ఈరోజు నిర్వహించిన 4 మండలాలు స్థాయి మధిర. ఎర్రుపాలెం. వైరా. బోనకల్ జోనల్ లెవెల్ లో %ఖ%/17 కబడ్డీ లో జిల్లాకు ఎంపికైన శ్రీనిధి విద్యార్థులు. బిఅజయ్ కుమార్ మరియు సిహెచ్. ఉపేంద్ర ను అభినందించిన పాఠశాల కరస్పాండెంట్ బి.అంజన బాబు, ప్రిన్సిపల్ బి. శ్రీనివాసరావు, డైరెక్టర్ చంధు, పీఈటి ప్రవీణ్ కుమార్, అధ్యాపకులు అభినందించారు.

# షర్మిలకు ఘన స్వాగతం పలికిన మద్దెల ప్రసాదరావు



మధిర ఆగస్టు 17 ప్రజా పాలన ప్రతినిధి బుధవారం నాడు దళిత విభాగాలు జిల్లా అధ్యక్షుడు ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలో జరిగిన మాజీ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి కుమార్తె వివాహానికి హాజరైన వైయస్సార్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ దళిత విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మద్దెల ప్రసాద రావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. స్వాగతం పలికిన వారిలో చింతకాని మండల అధ్యక్షులు వాకా వీరారెడ్డి ఉన్నారు.



## గౌతమ్ వాసుదేవ్ మీనన్..

# ఏది వదలడం లేదు!



ఒకప్పుడు దర్శకులు అంటే కేవలం తెర వెనుక మాత్రమే ఉండేవారు. వీలైనంత వరకూ తెర పై కనిపించకుండా ఉండడానికి ఎక్కువగా ప్రయత్నించేవారు. కానీ వారిలో కూడా చాలా మంచి నటులు ఉన్నారు అని తెలియడానికి సమయం చాలానే పడుతుంది. అప్పట్లో కొందరు మాత్రవే ప్రత్యేకమైన పాత్రలలో ఆకట్టుకునేవారు. కానీ కాలం మారుతున్న కొద్ది దర్శకులలో కూడా మంచి నటులు బయటకు వస్తున్నారు. ఇక దర్శకులలో ఎక్కువ సినిమాలలో నటించిన వారిలో ప్రస్తుతం గౌతమ్ మీనన్ టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు.అతను డైరెక్షన్ మొదలు పెట్టినప్పుడు నుంచే కూడా వెండితెరపై ఏదో ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించే ప్రయత్నం చేస్తున్నాడు. అది కూడా తన సినిమాల్లో కాకుండా మిగతా వారి సినిమాల్లో కనిపించే ప్రయత్నం చేస్తున్నాడు. గౌతమ్ వాసుదేవ్ అంటే తెలుగు వారందరికీ కూడా ఎన్నో ప్రేమకథలు గుర్తొస్తూ ఉంటాయి.ముఖ్యంగా ఏ మాయ చేసావే ఘర్షణ ఆల్ టైం ఫేవరేట్స్ లో ఒకటి అని చెప్పవచ్చు. అయితే ఇటీవల గౌతమ్ వాసుదేవన్ తమిళంలోనే కాకుండా తెలుగు సినిమాల్లో కూడా బాగానే నటిస్తున్నారు. రీసెంట్ గా వచ్చిన సీతారామం సినిమాలో అతను చేసిన ఒక మేజర్ పాత్ర బాగానే వర్కౌట్ అయింది.మొదట నితిన్ కొరియర్ బాయ్ కళ్యాణ్ అనే సినిమాలో నటించిన గౌతమ్ ఆ తర్వాత తరుణ్ భాస్కర్ ఈ నగరానికి ఏమైంది అనే సినిమాలో కూడా ఒక గెస్ట్ పాత్రలో కనిపించాడు. ఇక ఆ తర్వాత తమిళంలో అయితే వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళ్లిన ఈ దర్శకుడు తెలుగులో మంచి టైమింగ్ ఉన్న పాత్రలు వస్తే మాత్రం అసలు విడిచి పెట్టడం లేదు. అయితే కేవలం పాజిటివ్ రోల్స్ ఒరిజినల్ క్యారెక్టర్స్ మాత్రమే కాకుండా నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలు కూడా చేయాలి అని ఆలోచిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఇప్పటికే తమిళ దర్శకుడు సముద్రఖని పవర్ఫుల్ విలన్ గా తమిళం లోను ఇటు తెలుగులోనూ బాగానే రానిస్తున్నాడు.ఇక గౌతమ్ వాసుదేవ్ కూడా విజయ్ సినిమాలో పవర్ఫుల్ విలన్ గా కనిపించబోయే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది. విజయ్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో చేయబోతున్న సినిమాలో మెయిన్ విలన్ గా పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించబోతుండగా అందులో మరొక విలన్ గా గౌతమ్ వాసుదేవ్ సెలెక్ట్ అయినట్లుగా తెలుస్తోంది.ఇప్పటికే స్క్రిప్ట్ కు సంబంధించిన పనులు కూడా ఫినిష్ అయినట్లు సమాచారం. అసలే విక్రమ్ సినిమాతో నెగిటివ్ షేడ్స్ ఉన్న క్యారెక్టర్లు కూడా చాలా బలంగా చూపించిన లోకేష్ వాసుదేవ్ ని కూడా అదే తరహాలో ప్రజెంట్ చేస్తాడు అని చెప్పవచ్చు. త్వరలోనే ఈ విషయంలో ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. యాక్టింగ్ కెరీర్ ఇలా ఉంటె గౌతమ్ డైరెక్షన్ లో సినిమాలు పెద్దగా లేవు అన్నది నిజం .

# ఆస్కార్ బరిలో నేచురల్ స్టార్ మూవీ!

తెలుగు సినిమాకు మంచి రోజులొచ్చాయి. గత రెండు నెలలుగా వరుసగా సినిమాలు ఫ్లాప్ అవుతుండటంతో నిర్మాతలు భయాందోళనకు గురైన విషయం తెలిసిందే. తాజాగా ఆగస్టు 5న విడుదలైన బింబిసార సీతారామం అందరి అంచనాల్ని తారు మారు చేసి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ లుగా నిలిచాయి. ఈ సినిమాల విజయంలో టాలీవుడ్ లో కొత్త ఉత్సాహం మొదలైంది. తాజాగా విడుదలైన 'కార్తికేయ 2' కూడా ఔత్ తో పాటు నార్త్ లోనూ విజయ దుందుభి మోగిస్తుండటం విశేషం. ఈ నేపథ్యంలో తెలుగు సినిమా ఆస్కార్ బరిలో అనే వార్తలు టాలీవుడ్ వర్గాల్లో మరింత ఆనందాన్ని నింపుతున్నాయి. ఎన్నాళ్లో వేచిన ఉదయం అంటూ మన వాళ్లు ఈ వార్త కోసం ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ యంగ్ టైగర్ ఎన్టీఆర్ హీరోలుగా నటించగా చక్కన్న రాజమౌళి అత్యంత భారీ స్థాయిలో తెరకెక్కించిన 'ఆర్ఆర్ఆర్' వరల్డ్ వైడ్ గా విడుదలై సంచలన విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే.ఇటీవల ఓటీటీలో విడుదలైన ఈ మూవీపై హాలీవుడ్ స్టార్స్ టెక్నీషియన్స్ విదేశీ ప్రేక్షకులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ మూవీ ఆస్కార్ బరిలో నిలుస్తుందనే సంకేతాలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో పీరియాడిక్ సైన్స్ ఫిక్షన్ కూడా ఆస్కార్ బరిలో నిలవబోతుండటం టాలీవుడ్ ప్రేక్షకులతో పాటు మేకర్స్ ని సర్ ప్రైజ్ కు గురిచేస్తోంది. నేచురల్ స్టార్ నాని సాయి పల్లవి కృతిశెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన ఎపిక్ లవ్ స్టోరీ 'శ్యామ్ సింగరాయ్'. రాహుల్ సంక్రత్యన్ దర్శకత్వంలో నిహారిక ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్ పై రూపొందిన ఈ మూవీ గత ఏడాది డిసెంబర్ లో విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది.వెంకట్ బోయినపల్లి అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ మూవీ మూడు విభాగాల్లో ఆస్కార్ నామినేట్ అయింది. డిఫరెంట్ కైండ్ ఆఫ్ మూవీగా తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లని కాబట్టడమే కాకుండా విమర్శలకు ప్రశంసల్ని సైతం సొంతం చేసుకుంది. తెలుగు తమిళ మలయాళ భాషల్లో జనవరి 21 నుంచి ఈ మూవీ నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ మొదలైన దగ్గరి నుంచి దాదాపు 10 వారాల పాటు టాప్ లో ట్రెండ్ అవుతూ వచ్చింది.ఇంతటి క్రేజ్ ని సొంతం చేసుకున్న ఈ మూవీ తాజాగా ఆస్కార్ బరిలో మూడు విభాగాల్లో నామినేట్ కావడం నిజంగా విశేషం. పీరియాడిక్ ఫిల్మ్ బ్యాగ్రౌండ్ స్కోర్ క్లాసికల్ కల్చరల్ డ్యాన్స్ వంటి మూడు విభాగాల్లో ఈ మూవీ నామినేషన్ ని సాధించింది.హీరో నాని డ్యుయెల్ రోల్ లో నటించిన ఈ మూవీలో దేవ దాసీ వ్యవస్థపై తన రచనలతో తిరుగుబాటు చేసిన ఓ పత్రికా అధినేత కథగా ఈ మూవీని తెరకెక్కించారు. మిక్కీ జె. మేయర్ అందించిన నేపథ్య సంగీతం ఈ సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది. నాని సాయి పల్లవి తమ తమ పాత్రల్లో అద్భుతంగా నటించారు.



# 'కార్తికేయ-2' ని మెచ్చిన ఇస్కాన్

యంగ్ హీరో నిఖిల్ సిద్దార్ధ్ నటించిన 'కార్తికేయ 2' బాక్సాఫీస్ ని షేక్ చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈనెల 13 న రిలీజ్ అయిన సినిమా పాన్ ఇండియా వైడ్ రికార్డు వసూళ్ల దిశగా పయనిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లతో పాటు హిందీ బెల్ట్ లోనూ హౌస్ ఫుల్ కలెక్షన్లతో దూసుకుపోతుంది. 'కార్తికేయ' హిట్ నేపథ్యంలో ఏర్పడిన బజ్ ని నూరుశాతం సుసాధ్యం చేయడంలో సీక్వెల్ సక్సెస్ అయింది.తెలుగు మార్కెట్ ని మించి హిందీ మార్కెట్ లో సినిమా పరుగులు పెట్టిస్తుంది. ప్రస్తుతం టీమ్ ఆ సక్సెస్ ని ఎంజాయ్ చేస్తుంది. 'కార్తికేయ-3' ని అంతర్జాతీయ స్థాయిలో నిర్మించడానికి బడా నిర్మాణ సంస్థలు మధ్య గట్టి పోటీ ఏర్పడినా ఆశ్చర్యనపోనవసరం లేదు. తాజాగా ఈ చిత్రానికి ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఏ సినిమాకు దక్కని అరుదైన గౌరవం దక్కింది.ఇంటర్నేషనల్ సొసైటీ ఫర్ కృష్ణ కాన్షియస్నెస్ (ఇస్కాన్) కేటగిరీ 'కార్తికేయ 2' బృందానికి ప్రశంసాపత్రం మరియు కృతజ్ఞతా పత్రాన్ని జారీ చేసింది. ఇది నిజయంగా అరుదైన గౌరవమే. అంతర్జాతీయ స్థాయిలో ఫేమస్ అయిన ఇస్కాన్ ఓ చిత్రాన్ని మెచ్చడం అంటే చిన్న విషయం కాదు. తమ సిద్దాంతాలు..భావజాలంపైనా సినిమా అనేది ఎంతో ప్రభావం చూపితే తప్ప ఇలాంటి అరదైన ఘట్టాలు చోటు చేసుకోవు.ఇస్కాన్ ఇంత వరకూ ఏ సినిమాకి ప్రశంస పత్రాన్ని జారీ చేసింది లేదు. ఆ రకంగా ఇస్కాన్ నుంచి 'కార్తికేయ-2' కి అరుదైన గౌరవం దక్కిందని చెప్పొచ్చు.



ఇంతకుముందు ఇస్కాన్ బృందావన్ 'కార్తికేయ 2' టీమ్ మొత్తాన్ని ఆహ్వానించింది. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో టీజర్ను లాంచ్ చేసింది. 'కార్తికేయ 2' శ్రీ కృష్ణ భగవానుడి భావజాలం మరియు ఆధ్యాత్మికతని ఆధారంగా చేసుకుని తెరకెక్కించారు.ఈ నేపథ్యంలోనే ఇస్కాన్ బృందం మన చరిత్రను చూపించడానికి కార్తికేయ టీమ్ పడిన కృషని గుర్తించి ఇలాంటి అరుదైన గౌరవం కల్పించినట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి చందు మొండేటి దర్శకత్వం వహించారు. బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ ముఖ్య పాత్ర పోషించారు.అనుపమ పరమేశ్వరన్.. సత్య తదితరులు కీలక పాత్రల్లో నటించారు. కాల భైరవ సంగీతం అందించారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్-పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మించాయి.

# తెలుగు హీరోలు ఈ సినిమాను ఎలా వదిలేశారు..?

తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన సీతారామం సినిమా దుల్కర్ సల్మాన్ మరియు మృనాల్ ఠాకూర్ లకు మంచి పేరును తెచ్చి పెట్టింది. హీరోగా దుల్కర్ సల్మాన్ కి ఇది కెరీర్ బెస్ట్ మూవీ అనడంలో సందేహం లేదు. ఒక తెలుగు సినిమా కు మలయాళ హీరో ను తీసుకోవడం వెనుక ఉద్దేశ్యం ఏంటి అనేది దర్శకుడు హను రాఘవపూడి పలు సందర్భాల్లో చెప్పుకొచ్చాడు.కానీ అసలు విషయం ఏంటంటే సీతారామం సినిమా కథను తెలుగు హీరోలకే వినిపించాడట. ముగ్గురు నలుగురు హీరోలకు సీతారామం లైన్ వినిపించారు. కొందరికి పూర్తి కథను కూడా వినిపించారు.కాని వారు ఎవ్వరు కూడా హను రాఘవపూడి గత చిత్రాల అనుభవం నేపథ్యంలో... ఆయన సినిమాల ఫ్లాప్ నేపథ్యంలో ఓకే చెప్పలేదట.సీతారామం ను కాదన్న హీరోల్లో నాని మరియు రామ్ లు ఉన్నారట. వీరిద్దరిలో నాని కనుక సీతారామం సినిమాను చేసి ఉంటే ప్రాణం పోసినట్లుగా ఉండేది అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. నాని సహజ నటన సినిమాకు మరింత హైలైట్ అవ్వడంతో పాటు ఆయన కెరీర్ లో నిలిచి పోయే సినిమా అయ్యేది.టాలీవుడ్ లో పెద్దగా క్రేజ్ లేని దుల్కర్ సల్మాన్ తో సినిమా ను చేయడం వల్ల చాలా మంది డబ్బింగ్ సినిమా అనే అభిప్రాయం తో ఉండేవారు. సినిమాకు పాజిటివ్ టాక్ వచ్చిన తర్వాత అవన్నీ కూడా గాలికి కొట్టుకు పోయాయి.హీరోయిన్ గా నటించిన మృనాల్ ఠాకూర్ కి మంచి స్పందన వచ్చింది. హీరో మరియు హీరోయిన్ టాలీవుడ్ లో ఒకే చెప్పాలే కాని వరుసగా సినిమాల్లో ఆఫర్లు వచ్చే అవకాశం ఉంది.



## యదార్థ సంఘటనల ఆధారంగా "మూడు చేపల కథ": ముఖేష్ కుమార్

సమంత ఫేమ్ ముఖేష్ కుమార్ దర్శకత్వం వహించిన రెండో చిత్రం మూడు చేపల కథ విడుదలకు సిద్ధమవుతోంది. రియలిస్టిక్ డాక్యుమెంటరీ క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కిన ఈ చిత్రం ట్రైలర్ ఆవిష్కరణ సంస్థ కార్యాలయంలో నిరాడంబరంగా జరిగింది.దర్శకుడు ముఖేష్ కుమార్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ లోని సత్యసాయి జిల్లా, కదిరిలో జరిగిన కొన్ని యదార్థ సంఘటనల ఆధారంగా మూడు చేపల కథ రూపొందించాం. అందరినీ అమితంగా ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉంది. అతి త్వరలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అప్పాజీ, జీలన్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ పాల్గొన్నారు. పృథ్వి, అర్షద్ షేక్, బాలాజీ, సాయినాథ్, హర్ష, రెహ్మాన్, అనంతనేని గోపాలకృష్ణ, యాంకర్ సత్తెన్న, ధీరజ్ అప్పాజీ, శేషు కుమార్, ముఖేష్ కుమార్ నటించిన ఈ చిత్రానికి పి.ఆర్.ఓ ధీరజ్ అప్పాజీ, అసిస్టెంట్ డైరెక్టర్స్ డా కల్యాణ్, సుభాష్ గయ్, డి.ఓ.పి లోహిత్ అబ్దుల్లా, హర్షా, ఎడిటర్ సాయి కుమార్ ఆకుల, నిర్మాణం లియో ఫిల్మ్ కంపెనీ, పృథ్వి సినిమాస్, రచన, ఆలోచన, దృశ్యరూపం ముఖేష్ కుమార్ లుగా వ్యవహరిస్తున్నారు.

## తన ఫ్యాన్స్ కి థాంక్స్ తెలిపిన ఐకాన్ స్టార్ అల్లు అర్జున్!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రస్తుతం కోకాకోలా, కెఎఫ్‌సి మరియు ఇతర బ్రాండ్‌ల షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. తాజాగా సోషల్ మీడియా వేదిక గా సరికొత్త ఫోటో ను షేర్ చేశారు అల్లు అర్జున్. అతని కొత్త లుక్ కి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. తాజాగా ట్విట్టర్ లో అతనికి 7 మిలియన్ల మంది అభిమానులు ఉన్నారు.అల్లు అర్జున్ తన ట్విట్టర్ ప్రొఫైల్‌లోకి వెళ్లి తన అభిమానులకు కృతజ్ఞతలు తెలుపుతూ, "7, అందరి ప్రేమకు ధన్యవాదాలు" అని రాశారు. అతను తన చిత్రాన్ని కూడా పంచుకున్నాడు. వర్క్ ఫ్రంట్‌లో, అతని తదుపరి చిత్రం పుష్ప 2 త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ చిత్రం పై భారీ అంచనాలు నెలకొన్నాయి.


స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

PAY BACK TO SOCIETY SNEHA CLUB

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989